## మల్లన్న స్వామిని దర్శించుకున్న జడ్జి ప్రియాంక



16లో...


# కరీంనగర్ వార్త

సోమవారం 17, అక్టోబర్ 2022 | 16 పేజీలు


# మిల్లర్ల బియ్యం దందా



ఏజెంట్ల ద్వారా జోరుగా సాగుతున్న వ్యాపారం

తరుగు నష్టాన్ని అధిగమించేందుకు మిల్లింగ్‌లో పిడిఎస్ బియ్యం

రూట్ మార్చిన రేషన్ బియ్యం మాఫియా

పట్టుబడుతున్నా లెక్కచేయని వ్యాపారులు

రేషన్ బియ్యంను పాలీష్ చేస్తున్న వ్యాపారులు..?

2 లో..

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లాలో సీఎంఆర్ (కస్టమైజ్డ్ మిల్లింగ్ రైస్) మిల్లర్లు పిడిఎస్ దందాను యథేచ్ఛగా సాగిస్తున్నారు. సివిల్ సప్లయ్ డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు అంటే మిల్లర్లకు భయమే లేకుండా పోయింది. అక్రమ దందాకు మిల్లర్లు తెరలేపడంతో బియ్యం వ్యాపారులకు వరంగా మారింది, ట్రాన్స్‌పోర్ట్ భారం తగ్గి రాత్రికి రాత్రే టన్నుల కొద్ది పిడిఎస్ బియ్యాన్ని మిల్లర్లకు చేరుస్తూ సోమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. సివిల్ సప్లయ్, పోలీసులను మేనేజ్ చేయడం వ్యాపారులకు వెన్నతో పెట్టిన విద్య కావడంతో ఎన్నిసార్లు పట్టుబడిన వ్యాపారం మాత్రం ఆగడం లేదు.

## క్లర్క్‌పై విచారణ ఆటకెక్కిందా..?




2లో...

**రామగిరి, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఓ క్లర్క్‌పై గత జూన్ నెలలో అవినీతి ఆరోపణలు వచ్చాయి. అయితే దీనిపై విజిలెన్స్ అధికారులకు కూడా ఫిర్యాదు వెళ్లినట్లు సమాచారం. దీనిపై విచారణను అధికారులు చెప్పట్టినట్లు సమాచారం. అయితే విచారణ ఇప్పట్టికి కొలిక్కి రాలేదని ఈ విచారణ అటకెక్కిందా.? అనే అనుమానాలు కార్మిక సంఘాల నాయకుల్లోంచి వ్యక్తంమైతున్నాయి. వివారల్లోకి వెళ్ళితే గతం జూన్ నెలలో రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని కార్యలయంలోని ఫైనాన్స్ విభాగంలోని ఓ క్లర్క్ కాంట్రాక్టర్‌కు బిల్లుల చెల్లింపుల్లో భాగంగా చెక్కు మంజూరు సమయంలో లంచం తీసుకున్నారని ఆరోపణలు వచ్చాయి. దీనిపై కాంట్రాక్టర్ క్లర్క్‌పై ఫిర్యాదు చేయడంతో జరిగిందని తెలిసింది. దీంతో ఆర్జీ3 ఎస్‌ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి వివరణ అడుగగా విచారణ కూడా జరిపామని ఆయనను అడిగిన వివరణలో పేర్కోన్నారు.

## అభివృద్ధి పనులలో ప్రభుత్వం నిర్లక్ష్యం

అధికారులు ప్రభుత్వ యంత్రాంగం మెద్దు నిద్ర

రోడ్డు నిర్మాణ జాప్యానికి బాధ్యులు ఎవరు

రోడ్డు పై గుంతలతో వాహనదారుల ఇబ్బందులు

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** నాలుగు నెలల్లో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాల్సి ఉండగా నిధులు మంజూరై నాలుగేళ్లు గడుస్తున్నా పనులు ప్రారంభించక పోవడంపై విచారణ చేపట్టాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.

2వ పేజీలో...




## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ I ప్రిలిమినరీ పరీక్ష

- పరీక్షకు హాజరైన వారు 3520... గైర్హాజర్ అయినవారు 746

- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** జిల్లాలో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. ఆదివారం జిల్లాలోని అగ్రహారం, పట్టణంలోని పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ ఖిమ్యానాయక్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 17 పరీక్ష కేంద్రాలలో మొత్తం 4266 మంది అభ్యర్థులకు గాను 3520 అభ్యర్థులు పరీక్షకు హాజరు కాగా 746 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. మొత్తం 82.51 శాతం హాజరు నమోదు అయినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పీ సిఈఓ గౌతం రెడ్డి, ఆర్‌డిఓ పవన్‌కుమార్ తదితరులు ఉన్నారు.



# మిల్లర్ల బియ్యం దందా

మొదటి పేజీ తరువాయి...

**మిల్లర్ల మాయజాలం..:** సీఎంఆర్ మిల్లర్లు సివిల్ సప్లయ్ బియ్యాన్ని ఇవ్వడంలో మాయజాలం చేస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. జగిత్యాల జిల్లా పరిధిలో ప్రభుత్వ రంగ సంస్థల నుంచి కొన్న ధాన్యాన్ని దిగుమతి చేసుకున్న మిల్లర్లు క్వింటా వద్దకు 65కిలోల బియ్యాన్ని సివిల్ సప్లయ్‌కు అందజేయాల్సి ఉంటుంది. అయితే మిల్లర్ల వద్ద ధాన్యం నిల్వ చేసేందుకు సరైన వసతులను చూడకుండానే మిల్లర్లకు అనుమతులు ఇస్తుండడంతో భారీ వర్షాలకు వడ్లు తడిసి మిల్లర్లకు టన్నుల్లో తరుగువస్తుంది.

**మిల్లర్ల అడ్డదారి..:** మిల్లర్లు తరుగు నష్టాన్ని అధిగమించేందుకు అడ్డదారులు తొక్కుతున్నారని పలువురు బాహాటంగానే పేర్కొంటున్నారు. మిల్లర్లు తమ వద్ద ఉన్న స్టాక్ లెక్కలను చెప్పేందుకు తడబడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే లక్షలు వెచ్చించి వ్యాపారం చేస్తున్నా మిల్లు నిర్వాహకులు లాభాల బాట తొక్కేందుకు అడ్డదారులు నిర్మించుకొని తిరుగులేని దందా సాగిస్తున్నారు. రాత్రికి రాత్రి ఏజెంట్ల ద్వారా పిడిఎస్ బియ్యం దిగుమతి చేసుకుని తాము సేకరించి ధాన్యం చేసిన మిల్లింగ్‌లో కలుపుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. మిల్లర్లు గ్రామాల్లో ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని పిడిఎస్ బియ్యాన్ని ఏజెంట్ల ద్వారా సేకరిస్తున్నారు. ఆర్వాత వాటిని పాలిష్ చేసి సివిల్ సప్లయ్‌కు అప్పగిస్తున్నారు. కొంతమంది నూకలుగా మార్చి లిక్కర్ ఫ్యాక్టరీలకు తరలిస్తున్నట్లుగా తెలుస్తోంది. జిల్లాలో అక్రమ బియ్యం వ్యాపారం మిల్లర్లకు కాసులు కురిపిస్తోంది. ఏదిఏమైనా జిల్లాలో మిల్లర్లపై ఒక కన్నువేసి అక్రమ దందాను అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# క్లర్క్‌పై విచారణ ఆటకెక్కిందా..?

మొదటి పేజీ తరువాయి...

విచారణలో ప్రాథమికంగా తేలడంతో సంబంధిత అధికారులు 10పది రోజుల పాటు తక్షణ చర్యల్లో ఒక్క క్లర్క్‌పై సస్పెండ్ (చార్జీ షీట్ వేసి) వేటును వేశారని మరో రోజు అప్పట్లోనే ఆర్జీ3 ఏరియా (అధికార ప్రతినిధిని) పర్సనల్ డిజియం విలాస్ పొద్దార్‌ను వివరణలో క్లర్క్‌ను సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. అయితే అనతరం గుర్తింపు సంఘంలోని కొందరు పైస్థాయి నాయకుల పైరవీతో మళ్ళీ మూడు నాలుగు రోజులకే సస్పెండ్ వేటును ఎత్తివేశారని, అనతరం కేవలం ఆ క్లర్క్‌కు సీటును మార్చి విధుల్లోకి తీసుకోవడం జరిగిందని సమాచారం. విచారణ పూర్తి స్థాయిలో పూర్తి కాకుండానే అధికారులు విధుల్లోకి తీసుకోవడంలో అంతర్యామేంటో తెలియాల్సి ఉంది. అయితే ఈ తంతు వ్యవహారంపై విజిలెన్స్‌కు ఫిర్యాదు వెళ్ళినట్టు, కాగా విజిలెన్స్ విచారణను కూడా అధికారులు చెప్పట్టినట్టు సమాచారం. కానీ ఆ విచారణ ఇంకా పూర్తి కాలేదని, దీంతో ఆ క్లర్క్‌పై చర్యలు తీసుకోలేదని కార్మికుల్లోంచి, ఆ విచారణ ఆటకెక్కిందా..? అనే ప్రశ్నలు కార్మిక సంఘాల నాయకుల్లోంచి వినిపిస్తోంది. ఒక క్లర్క్‌పై వచ్చిన ఫిర్యాదుపైనే నెలలుగా విచారణ పూర్తి కాలేదా..? లేకా ఎవరైనా అధికారులు విచారణను జరుగకుండా, సస్పెండ్ వేటును ఎత్తివేసినట్లు విచారణను ఎత్తి వేయించారా..? ఇంకా ఈ వ్యవహారంలో ఎవరైనా అధికారులున్నారా..




అందుకే విచారణ ఆటకెక్కిందా..? అనే అనేక అనుమానాలను కార్మికుల్లోంచి, కార్మిక సంఘాల నాయకుల్లోంచి వెలువడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి గత విచారణను వేగంగా పూర్తి చేస్తారో వేచి చూడాలి. అయితే దీనిపై ఆర్జీ3 అధికార ప్రతినిధి విలాస్ పొద్దార్‌ను వివరణ అడుగగా ఓ క్లర్క్ లంచం తీసుకున్నారని ఓ కాంట్రాక్టర్ క్లర్క్‌పై ఫిర్యాదు రావడంతో విచారణను పూర్తి స్థాయిలో చేపట్టడం జరిగిందన్నారు. విచారణలోని అంశాలను జీయం స్థాయిలో పరిశీలించి రెండు మూడు రోజుల్లో చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

# అభివృద్ధి పనులలో ప్రభుత్వం నిర్లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

జిల్లా కేంద్రంలో అయన నివాసంలో అదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రోడ్ల నిర్మాణ విషయంలో పూర్తి నిర్లక్ష్యంగా ఉన్నదని అన్నారు. 2018 జూన్‌లో జగిత్యాల బైపాస్ రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు అయ్యాయని 2018 సెప్టెంబర్ లో రోడ్డు నిర్మాణానికి కాంట్రాక్టర్ సంబందిత ప్రభుత్వ విభాగం చేసుకున్నారని అన్నారు. టియుఎఫ్ఐడిసి ద్వారా నిధులు మంజూరు కాగా రూ 2. 56 కోట్లతో పనులకు టెండర్ వేశారు పనులు కాకపోవడం సరికాదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి చలనం లేదని మండి పడ్డారు. వెంటనే బైపాస్ రోడ్డు నిర్మనులు ప్రారంబించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిసిసి సభ్యులు గిరి నాటభూషణం, ఎస్‌సి సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ బాబు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండ మధు, మండల అధ్యక్షులు జున్ను రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు నేహాల్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, యూత్ నాయకులు లైశెట్టి విజయ్, చాంద్ పాషా, మాజీ సర్పంచ్ రాదాకిషన్ తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీదేవిపేటలో పాత చీపుర్లతో రైతుల రాస్తారోకో

**వెంకటాపూర్, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో నర్సింగాపూర్, లక్ష్మీపురం, లక్ష్మీదేవిపేట గ్రామాల రైతులు పాత చీపుర్లు పట్టుకొని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలోని విశ్వ బ్రాహ్మణ కమ్యూనిటీ హాలు నుండి ప్రధానకూడలి లోని అంబేద్కర్ సెంటర్ వరకు రైతులు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం రోడ్డుపై సుమారు గంట పాటు బైఠాయించి 359, 105 సర్వే నెంబర్ల భూమి లపై ప్రభుత్వానికి తప్పుడు నివేదిక ఇచ్చాడని సర్పంచ్ పై తమ నిరసనను వ్యక్తం చేశారు. ఆగ్రహంతో సర్పంచ్ గట్టు కుమారస్వామి ఇంటిని ముట్టడించేందుకు రైతులు యత్నం చేశారు. సర్వే నెంబర్లు 359, 105 లలో 60 ఏళ్ల నుండి భూములను సాగు చేసుకుంటుండగా సర్పంచ్ రెవెన్యూ సిబ్బందికి అవి ప్రభుత్వ భూములని తప్పుడు నివేదికలు ఇవ్వడంతో తాము నానా ఇబ్బందులు పడుతున్నామని రైతులు తెలిపారు. ఒక గ్రామ సర్పంచ్ అయి ఉండి రైతులకు మేలు చేయాల్సింది పోగా సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీతో చేతులు కలిపి అమాయక ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్నాడని ఆరోపించారు. సర్వే నెంబర్ 359 లో 961 ఎకరాలు, సర్వే నెంబర్ 105 లో 133 ఎకరాల పట్టా భూమిలో రెవెన్యూ అధికారులు రికార్డులు పరిశీలించకుండా కనీసం నోటీసులు ఇవ్వకుండానే ఆ భూములు అసైన్డ్ భూములుగా మార్చడం వలన మూడు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాతల కాలం నాటి నుండి భూములను కొనుగోలు చేసి సాగుచేసుకొని బ్యాంకుల్లో లోనులు సైతం తీసుకున్నామని ఇప్పుడు అవి ప్రభుత్వ భూములని ప్రకటించడం బాధాకరంగా ఉందని రైతులు అన్నారు. 105 సర్వే నెంబర్ లో 10 సంవత్సరాలుగా పెంచుకుంటున్న జామాయిల్ చెట్లను నరికివేసి పట్టాలు ఇప్పిస్తామని సర్పంచ్ పేద ప్రజలను మోసం చేస్తున్నారని వారు ఆరోపించారు. గుప్త నిధుల తవ్వకాలు, క్షుద్ర పూజలు చేసే సర్పంచి హైకోర్టును కూడా తప్పుదోవ పట్టించంతో రూ. 50 వేలు జరిమాన వేయడం జరిగిందని అన్నారు. ఎన్నో కేసులు ఉన్నా ధన బలంతో దౌర్జన్యాలకు పాల్పడుతున్న సర్పంచ్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాస్తారోకో విషయం తెలుసుకున్న ములుగు సి.ఐ రంజిత్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెతానని, ఆర్డీఓ స్థాయి అధికారితో పూర్తిస్థాయి సర్వే జరిపించి న్యాయం జరిగేలా చూస్తానని పేర్కొనడంతో రైతులు రాస్తా రోకోను విరమించారు. కాగా అమాయకులను తప్పుదోవ పట్టిస్తున్న సర్పంచ్ తో పాటు గట్టు రాజయ్య, గుండ్ల నర్సయ్య, మారపల్లి సమ్మయ్య, మామిడి నరసింహారాములు అలియాస్ పులిపై కేసు నమోదు చేయాలని వారు సిఐని రైతులు కోరారు. ఈ రాస్తా రోకో కార్యక్రమంలో రైతులు సూర్యనేని మురళీధర్ రావు, గొర్రె ఓదెలు, గాజబోయిన దేవేందర్, బస్వోజు రమణాచారి, వెల్పూరి శంకర్, వేల్పుల సమ్మయ్య, మోహన్, మాజీ ఎంపీటీసీ గొర్రె లక్ష్మి, పోలం లక్ష్మి ప్రసన్నలతో మూడు గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## ప్రపంచవ్యాప్తంగా ముందుకెళ్లుతున్న డిజిటల్ బ్యాంక్‌లు

### కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** డిజిటల్ బ్యాంక్‌లు ప్రపంచవ్యాప్తంగా ముందుకెళ్లుతున్న కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖమంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలో ఎస్‌బీఐ బ్యాంక్‌లో ఆదివారం డిజిటల్ బ్యాంకింగ్ యూనిట్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బ్యాంకు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో 75డిజిటల్ బ్యాంకులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ జాతికి అంకితం చేశారన్నారు. డిజిటల్ బ్యాంకింగ్‌లో 11, 12రకాల బ్యాంక్‌సేవలు ఉన్నాయని వివరించారు. మొదటగా తెలంగాణలో మూడు డిజిటల్ బ్యాంక్ యూనిట్లను ప్రారంభించడం జరిగిందని తెలియచేశారు. డిజిటల్ బ్యాంక్‌లు ప్రపంచ వ్యాప్తంగా ముందుకెళ్లుతున్నాయని తెలిపారు. రైతులకు నరేంద్రమోడీ ఇస్తున్న డిజిటల్ బ్యాంకింగ్ సిస్టమ్ ద్వారా ఇంటినుంచే లావాదేవీలు చేసుకోవచ్చునని తెలిపారు. సామాన్యులకు సైతం క్రెడిట్ కార్డులు, పేటీఎం కార్డులు ఉన్నాయని, ఇంటర్నెట్ బ్యాంకింగ్, డిజిటల్, బ్యాంకింగ్ చిరువ్యాపారులు సైతం వాడుతున్నారని తెలిపారు. జన్‌ధన్ అకౌంట్ కింద పేద ప్రజలకు 25లక్షల కోట్ల రూపాయలు అందచేశామని తెలిపారు. పేదప్రజలకు మధ్య దళారులతో మోసపోకుండా నాలుగుకోట్ల రేషన్‌కార్డులు గుర్తించి తొలగించడం జరిగిందన్నారు. కరోనా కాలంలో కూడా వ్యాక్సినేషన్ ఉచితంగా అందించినట్లు వివరించారు. సమావేశంలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డియాదగిరిరెడ్డి, బ్యాంక్ అధికారులు మేనేజింగ్ డైరెక్టర్ (ఆర్.సి అండ్ ఎస్ఎఆర్‌జి) అశ్విన్‌కుమార్ తివారి, హైదరాబాద్‌సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ అమిత్ జింగ్రాన్, జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, బీజేపీ నాయకురాలు రావుపద్మ, పార్టీ జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ పరీక్షలు



**మహబూబాబాద్, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

జిల్లాలో గ్రూప్-1 పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా ముగిసాయని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. జిల్లాలోని మహబూబాబాద్‌లో 13 పరీక్షా కేంద్రాలు, తొర్రూర్‌లో రెండు పరీక్షా కే ంద్రాలు ఏర్పాటు చేయగా 3279 మంది అభ్యర్థులు గ్రూప్-1 పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. పలు కారణాల నేపథ్యంలో 773 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్షలను విజయవంతంగా నిర్వహించిన జిల్లా అధికార యంత్రాంగానికి, పోలీసు అధికారులు, సిబ్బందికి కలెక్టర్ శశాంక ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థుల హాజరు శాతం, బయోమెట్రిక్ విధానం, ప్రథమ చికిత్స క్యాంప్‌ను కలెక్టర్ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసారు.

## ప్రశాంతంగా గ్రూప్ -I ప్రిలిమినరీ పరీక్ష

**భూపాలపల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా నిర్వహించినట్లు కలెక్టర్ భవేష్‌మిశ్రా తెలిపారు. పట్టణంలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహిస్తున్న సంఘమిత్ర డిగ్రీ కాలేజి, మాంటిస్సోరీ స్కూల్, ప్రభుత్వ డిగ్రీ కాలేజిలలో గల పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. జిల్లాలో 2373 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోగా వీరి కోసం 9 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా అందులో 1915 మంది అనగా 80.69శాతం మంది పరీక్షకు హాజరు అయినట్లు వెల్లడించారు. బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం ద్వారా ఉదయం 8.30 నుండి 10.15 వరకు అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించామని, పరీక్షా కేంద్రాల్లో అవసరమైన విద్యుత్ సరఫరా, సీసీ కెమెరా, విద్యార్థులకు డెస్క్, తాగునీటి సౌకర్యం కల్పించామని, పారదర్శకంగా పరీక్షల నిర్వహణ జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలకు దివ్యాంగులు, ప్రత్యేక అవసరాలు కలిగిన అభ్యర్థులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ మండలంలోని నాగారం గ్రామ పంచాయతీ పరిధిలో గల మూలమలుపు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బసంతనగర్‌కు చెందిన అలీహుస్సేన్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. బసంతనగర్ నుంచి అలీ హుస్సేన్ బైక్‌పై కమాన్‌ఫూర్ వైపు వస్తుండగా ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు 108కు ఫోన్ చేయగా, 108 సిబ్బంది కుమార్,హబీబ్‌లు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడ్డ అలీ హుస్సేన్‌ను 108లో చికిత్స నిమిత్తం పెద్దపల్లి ఆసుపత్రికి తరలించారు.

## మునుగోడులో టిఆర్ఎస్ నాయకుల ప్రచారం

పెగడపల్లి - ప్రభాతవార్త :



మునుగోడు అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం పెగడపల్లి మండల టిఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తున్నారు. సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం ఆదివారం మునుగోడు నియోజకవర్గం శ్రీధిపల్లి గ్రామంలో చండూర్ మార్కెట్ కమిటి చైర్మన్ గుర్రం వెంకట్‌రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, నాయకులు గోలి సురేంధర్ రెడ్డి, నగావత్ తిరుపతి నాయక్, ఎరవేని రమేష్, మడిగల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని మూలరాంపూర్ సర్పంచ్ ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని మూలరాంపూర్ సర్పంచ్ సుంచు సంతోష్(45) తన తోటలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. సుమారు గత నాలుగు సం.లుగా మూలరాంపూర్ గ్రామ సర్పంచ్‌గా కొనసాగుతున్నారు. ఈ మధ్య గత కొంతకాలంగా మానసికంగా సరైన మతిస్థిమితం లేకుండా జీవిస్తున్నాడు. ఈ క్రమంలో ఆసుపత్రులకు వెళ్ళి చికిత్స చేసుకుని మందులు వాడుతున్నాడు. కాగా ఆదివారం ఆసుపత్రికి వెళ్ళి వచ్చినట్లు కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపారు. ఆసుపత్రికి వెళ్ళి వచ్చి తన వ్యవసాయ తోటలోకి వెళ్లి అక్కడ చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. కాగా పోస్టుమార్టం నిమిత్తం మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు.

**సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే...**

మండలంలోని మూలరాంపూర్ గ్రామ సర్పంచ్ సుంచు సంతోష్ ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాగా మునుగోడు ఎన్నికల ప్రచారంలో ఉన్న ఎమ్మెల్యే సర్పంచ్ ఆత్మహత్యకు గల కారణాలను ఇబ్రహీంపట్నం మండల నాయకులను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

**సంతాపం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే....**

మూలరాంపూర్ గ్రామ సర్పంచ్ సుంచు సంతోష్ ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు సర ్పంచ్ కుటుంబ సభ్యులకు ఆదివారం తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యుల పరామర్శ

కథలాపూర్, ప్రభాతవార్త

కథలాపూర్ మండల జడ్పీటీసీ సభ్యుడు నాగం భూమయ్య కూతురు వస్మిత ఇటీవల మృతి చెందిన సంఘటన తెలిసిందే. కాగా ఆయన కుటుంబాన్ని ప్రణాళిక సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట జగిత్యాల జడ్పీచైరె ్మన్ దావ వసంతసురేష్, జడ్పీవైస్ చైర్మెన్ హరిచరణ్‌రావు, జడ్పీటీసీ సభ్యులు అశ్విని, సుధారాణి, ఎంపీపీ రేవతి, వైస్ ఎంపీపీ కిరణ్‌రావు, కోఆప్షన్ సభ్యులు రఫీ, మండల నాయకులు,

## ఓదెల మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జడ్జీ ప్రియాంక

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలో పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయంలో ఆదివారం సుల్తానాబాద్ జడ్జీ ప్రియాంక ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన జడ్జీ ప్రియాంకకు ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది జడ్జీ ప్రియాంకను సన్మానించి స్వామివారి చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శీలం లక్ష్మణ్, ఆలయ కమిటి డైరెక్టర్ మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి, రత్నాకర్, అర్చకులు భవాని, పోలీస్ సిబ్బంది రాజేందర్, రాజు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మర్మత్తు పనులు త్వరగా పూర్తిచేయాలి

### జగిత్యాల డిసీసీ అధ్యక్షులు లక్ష్మణ్‌కుమార్

పెగడపల్లి - ప్రభాతవార్త :



ఎల్లాపూర్ నుండి ల్యాగలమర్రికి వెళ్లె దారి గత రెండు నెలల క్రితం వర్షాల కారణాంగా గండి పడి రోడ్డు తెగిపోయిన ఇప్పటికి మర్మత్తుల పనులు ప్రారంభించలేదని జగిత్యాల డిసీసీ అధ్యక్షులు లక్ష్మణ్‌కుమార్ ఆరోపించారు. ఆదివారం స్థానిక నాయకులతో కలిసి రోడ్డుపై పడ్డ గండిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులకు, సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవటం లేదన్నారు. తెగిపోయిన గండిని పది రోజులలు పూడ్చి వెంటనే మర్మత్తులు పూర్తి చేయాలని లేనిచో మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో రైతుల పక్షాన నిరసనలు, ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, నాయకులు ఆకుల విష్ణు, రాకేష్ యాదవ్, రంగు మహేంధర్, రాజశేఖర్, నందిరెడ్డి, భీమయ్య, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తూ సిలిండర్ పేలి మహిళకు గాయాలు

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ప్రమాదవశాత్తూ సిలీండర్ పేలి ఎన్నం సత్తవ్వ అనే మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. సత్తవ్వ ఇంట్లో వంట చేస్తుండగా సిలీండర్ గ్యాస్ లీకేజీ కావడంతో మంటలు చెలరేగడంతో గాయాలపాలైంది. ఇది గమనించిన చుట్టుపక్కల వారు సత్తవ్వను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.

# నేరాలు-దారుణాలు

## మృతురాలి కుటుంబానికి నాగుర్ల పరామర్శ

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన ఇంగ్లే మొగిలి కుమార్తె ఇంగ్లే తేజస్విని ఇటీవల కుటుంబ సభ్యులతో కలసి తిరుపతికి వెళ్ళుచుండగా గూడూరు రైల్వేస్టేషన్‌లో ప్రమాదవశాత్తు రైలుకింద పడి మృతి చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర రైతుఋణ విమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న శ్రీరాములపల్లి గ్రామానికి వచ్చి తేజస్విని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా నాయకులు హింగే శివాజి, కొల్లూరి కండేరావు, పేర్యాల లింగమూర్తి, బాసిరె కృష్ణ, ఇల్లందకుంట మండల అధ్యక్షుడు ఇరువాల శ్రీనివాస్, ఇంగ్లే మొగిలి, ఇంగ్లే ప్రభాకర్, ఇంగ్లే లక్ష్మయ్య, తిప్పారపు వీరన్న, ఇంగ్లే రవీందర్, మొగిళి, రాజు, అశోక్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా మల్లేశం అరుకటి

ప్రభాత వార్త ఇల్లంతకుంట



ఇల్లంతకుంట విష్కార్ పౌండేషన్ ఇండియా మహరాష్ట్ర ఎన్ జి ఓ వారిచే ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జవారిపేట ప్రదానోపాధ్యాయులు అరుకటి మల్లేశం రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అదివారం అందిచారు సలార్జింగు మ్యూజియం హైదరాభాద్ లో అందుకున్నారు రాష్ట్ర మానవహక్కుల కమిటి చైర్‌పర్సన్ జస్టిస్ చందయ్య డిప్యూటి కమిషన్ ఆప్ పోలీస్ హైదరాబాద్ మధుకర్ స్వామి అవిష్కర్ పౌండెషన్ అధ్యక్షులు సంజయ్ పవార్ అవిష్కర పౌండేషన్ తెలంగాణ అధ్యక్షులు షాద్రక్ సుందరయ్య సెక్రటరీలు అవార్డ్ ప్రధానం చేశారు రాష్ట్ర జాతియ స్థాయిలో అవార్డులు అదించరు మల్లేశం కు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ రావడంపట్ల తోటి ఉపాధ్యాయులు స్నేహితులు అభినందించారు

## 30 పడుకల ప్రభుత్వ ఆసుపత్రి హామీని నెరవేర్చనీ మంత్రి కే టి ర్

ప్రభాత వార్త ఇల్లంతకుంట



ఇల్లంతకుంట మండలం కేంద్రంలో 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మిస్తానని చెప్పిన జిల్లా మంత్రి హామీ ఇచ్చి 53 నెలలు గడుస్తున్నా హామీని నెరవేర్చకపోవడంతో కెటిర్ తిరుపై మండల కెంద్రంలో బీజెపి నాయకులు దర్నా చేసారు బీజెపి మండల ఆధ్యక్షుడు మాట్లడుత్ మంత్రి కెటిర్ ఇచ్చిన హామీ నెరవేర్చలనిలాని ధర్నచేస్తూ నినాదాలు చేస్తూంటే పోలీస్‌లను పంపి నిరసన కార్యక్రమలాను ఆపించటం సరికాధు అన్నారు ఈ దర్నా కార్యక్రమంలో బోల్లారం ప్రసన్న బత్తిని స్వామి కథ మల్లేశం గజ్జల శ్రీనిహస్ చుక్క రమేష్ బోల్లం రవి భోయిని రంజిత్ పయ్యావుల ఎల్లయ్య కిషన్ రాజు శ్రీహరి శ్రీశైలం గంగాధర్ రజినీకాంత్ అనిల్ పున్ని సంపత్ శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు

# పెంచిన మున్సిపల్ పన్నులు తగ్గించే వరకు ఉద్యమిస్తాం

## - మున్సిపల్ పన్ను బాదితుల ఐక్య కార్యచరణ సమితి

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని పెంచిన మున్సిపల్ పన్నులు తగ్గించే వరకు దశల వారిగా ఉద్యమించనున్నట్లు మున్సిపల్ పన్ను బాదితుల ఐక్యకార్యాచరణ సమితి ప్రకటించింది. ఈ మేరకు వరలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో పట్టణంలోని మేదావులు,విశ్రాంత ఉద్యోగులు, వ్యాపార వర్గాలు ,ఇంటి యజమానులు పాల్గోన్నారు. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మున్సి పాలిటిలో ఇంటి పన్నులు పదింతలకు పైగా పెంచడాన్ని ఐక్య కార్యాచరణ సమితి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు గ్రామ పంచాయితి నుండి మున్సిపల్ గా మారినప్పటికి ఎలాంటి అభివృద్దికి



నోచుకోలేదని ఐనా పన్నులు ఒకేసారి పెంచి మాపై మోయలేని బారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిరువ్యాపారులు, రైతులు, చేనేత కార్మికులు అధికంగా ఉన్న పట్టణంలోఆర్థకంగా వెనుకబడి ఉన్న సమాజంలో ఇలాంటి పన్నులు విధించడం ద్వారా ప్రజలు అప్పు తెచ్చి మున్సిపల్ పన్నులు చెల్లించే పరిస్థితి ఉందని వాపోయారు. పెంచిన మున్సిపల్ పన్నులను తగ్గించే వరకు ఐక్యకార్యాచరణ సమితి ఆద్వర్యంలో దశల వారిగా ఉద్యమించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు రిటైర్డు డిసిఓ గుర్రం ఇంద్రసేనారెడ్డి, కొల్లూరి ఆనందం, చేపూరి సత్యనారాయణ, కటుకం మల్లికార్జున్, గుర్రంమల్లారెడ్డి, గుర్రం రవీందర్ రెడ్డి, నాంపెల్లి బాబు, మెడి చంద్రయ్య, ఎన్నం మునిందర్, నార్ల శివ, మారంపెల్లి నాగ భూషణం, రేపాల మునిందర్, బత్తిని ప్రశాంత్, జలపతిరెడ్డి, మెరుగు ఒదేలు, చెట్టిపల్లి కిషన్, గుండేటి వెంకటరమణ, ఇప్పనపల్లి రాజేశం, చిల్ల శ్రావణ్, గోవులకొండ లక్ష్మినారాయణ, సిరిపురం శ్రీనివాస్, కొక్కుల రాంమోహన్, మేడి శ్రీనివాస్, సమర్, కుమార్, తదితరులు పాల్గోన్నారు.

# రామగుండం రాజకీయాన్ని ఇరకాటంలో పడేసిన దళిత బంధు

## - జిల్లా మంత్రికి ఫిర్యాదు చేసిన కార్పొరేటర్లు

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకం రాజకీయాలను ఇరకాటంలో పడేసినట్లయింది. అప్పటి వరకు వేద వాక్కుగా కొనసాగిన రామగుండం ఎమ్మెల్యే మాట ఇప్పుడు కాస్తా ఫరక్ వచ్చినట్లు కనిపిస్తుంది. రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో కేవలం రెండు మండలాలు, రామగుండం నగర పాలక సంస్థ ఉన్నాయి. ఈ నియోజక వర్గంలో దాదాపు 70శాతం కార్పొరేషన్ పరిధిలో ఉన్నాయి. 50డివిజన్లతో ఉన్న ఇందులో ఎన్నికలలో అధికార తెరాసా పార్టీ కేవలం 18 డివిజన్లకే పరిమితం అయినప్పటికీ ఎన్నికల అనంతరం జరిగిన రాజకీయ పరిణామాల ఫలితంగా ప్రస్తుతం ఆ సంఖ్య 34కు చేరింది. దాదాపు ఈ 34 మంది కార్పొరేటర్లు ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను చూసి, మాటకు కట్టుబడి జరిగింది. మొదటి దళిత బంధు పథకంలో ఏమి జరిగిన అప్పుడు రెండవ దఫా వచ్చే పథకంలో చూస్తామని కొందరు కార్పొరేటర్లను నెట్టుకు వచ్చారు. ఇక రెండవ దఫా దళిత బంధు పథకం రావడం, అందుకు సంబంధించిన జాబితా సిద్ధం చేయడం లాంటి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఈ సారి ఒక్కో కార్పొరేటర్ తమకు ఒక్కొక్కరికి కనీసం ఆరు యూనిట్లను కేటాయించాలని కోరుతున్నారు. అయితే ఎమ్మెల్యే ఆత్రం రెండు కంటే ఎక్కువ కేటాయించేది లేదని స్పష్టం చేశారు. దీంతో ఎమ్మెల్యే మాటకు ఎదురు తిరిగే పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం ఇంతింతై పెద్దగానే అయింది. తమకు ఆరు దళిత బంధు యూనిట్లు కేటాయించాలని ఎమ్మెల్యేకు 25 మంది కార్పొరేటర్లు ఒక లేఖను కూడా ఇచ్చారు. ఆ తరువాత మరోసారి సమావేశం అయిన కార్పొరేటర్లు తమ కోటాను తగ్గించేందుకు అంగీకరించేది లేదని , మరో కొత్త నినాదాన్ని తెర పైకి తెచ్చారు. తమ డివిజన్లలో అభివృద్ధి పనులు చేపట్టడం లేదని, కార్పొరేటర్లు ఇలాంటి విషయాలపై జిల్లా మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను స్వయంగా కలిసి ఎమ్మెల్యేపై ఫిర్యాదు కూడా చేశారు. ఎమ్మెల్యే స్వంత పార్టీ కార్పొరేటర్లను కనీసం మర్యాదగా వ్యవహరించడం లేదని కూడా ఫిర్యాదు చేశారు. ఆర్ఎఫ్‌సిఎల్ లాంటి ఉద్యోగాల కుంభ కోణం లాంటి అనే విషయాలు మంత్రి దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలుస్తోంది. కార్పొరేటర్లకు న్యాయం జరిగేలా చూసేందుకు మంత్రి కార్పొరేటర్లకు హామీ ఇచ్చారు. అలాగే పార్టీ నియమ, నిబంధనలు ఉల్లంఘున చేయకుండా అందరూ సమన్వయంతో ఉండాలని కార్పొనరేటర్లకు సూచించారు. ఏది ఏమైనప్పటికీ సొంత పార్టీకి చెందిన కార్పొరేటర్లు జిల్లాకు ప్రత్యేకంగా పోయి మంత్రికి ఫిర్యాదు చేయడం లాంటి పరిణామాలు ఇక్కడి రాజకీయా వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఇలాంటి పరిణామాలు ఎమ్మెల్యేకు తల నొప్పిగా తయారైందని చెప్పవచ్చు.

కోరుట్ల వార్త

# కోటకు ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యవర్గంలో చోటు

రామగిరి, అక్టోబర్ 16, ప్రభాతవార్త



కాంగ్రేస్ పార్టీ అనుబంధ ఉన్న ఐఎన్‌టీయూసీ ఉమ్మడి రాష్ట్రాల కార్యవర్గంలో తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి కోల్‌మైన్ లేబర్ యూనియన్ ఐఎన్‌టీయూసీలోని కోల్ బెల్ట్ ప్రాంతంలోని వివిధ నాయకులకు రాష్ట్రా కార్యవర్గంలో చోటును కల్పించారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని రామగిరి మండలం పరిధిలోని సింగరేణి సంస్థ ఐఎన్‌టీయూసీ ఆర్జీ3 ఏరియా ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తున్న కోట రవీందర్ రెడ్డికి ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యవర్గంలో చోటు దక్కిందని సమాచారం. దీంతో ఆర్జీ3 ఏరియాలోని ఐఎన్‌టీయూసీ నాయకులు పలువురు నాయకులు కోటకు ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యవర్గంలో చోటు దక్కడంతో సంతోషం వ్యక్తం చేశారు.

# విద్యార్థుల్ని అభినందించిన ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిదిలోని కొలిమికుంట గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు పొత్తూరి సిద్దు మొదుంపల్లి గణేష్ లకు 5వ తరగతిలో బెస్ట్ అవలెబుల్ స్కూల్ నందిని స్కూల్ కరీంనగర్‌లో ప్రవేశం పొందిన సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, ఎస్వీజేసి కళాశాల టీమ్ మహిపాల్ రెడ్డి, సింహాచలం హరికృష్ణ, తల్లిదండ్రులు తిరుపతి, మహేష్, ప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.

# నూతన విద్యుత్‌ట్రాన్స్‌ఫారం ఏర్పాటు

చొప్పదండి ప్రభాతవార్త:



నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫారంను గణేష్‌నగర్‌లో ఏర్పాటు చేశారు. ఈ మేరకు పట్టణ కేంద్రంఒ గ 10వ వార్డుపరిధిలోని ప్రజలు గత 30 సంవత్సరాల నుండి విద్యుత్ అంతరాయం కలగడం వలన పాత ట్రాన్స్‌ఫారం 150 కెవి కెపాసిటి ఉండడంతో లో-ఒల్టేజి విద్యుత్ సమస్యతో గణేష్ నగర్ ప్రజలు, చేనేతకార్మికులు నానా ఇబ్బందులు పడ్డారు. అట్టి విద్యుత్ సమస్యను స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి దృష్టికి తీసుకెల్లగా చైర్ పర్సన్ వెంటనే స్పందించి విద్యుత్ అధికారులతో మాట్లాడి ప్రత్యేకమైన చొరవ తీసుకుని మరొక నూతన ట్రాన్స్‌ఫారం 100 కెవి కెపాసిటి ది ఏర్పాటు చేసి స్థానిక ప్రజల విద్యుత్ సమస్యనువారి కష్టాలను తీర్చినారు. గణేష్‌నగర్‌లో గత 30 సంవత్సరాలుగా ఏర్పడ్డ విద్యుత్ సమస్యను తీర్చినందుకు గాను చైర్‌పర్సన్‌గుర్రం నీరజ భూంరెడ్డికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ నిరంతరాయం విద్యుత్ సరఫరా అందించెందుకు అన్నివెళాల ముందుంటామని అన్నారు. ప్రజలు కూడా తమకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొత్తూరి స్వతంత్రభారతి నరేష్, విద్యుత్ అధికారులు వార్డు ప్రజలు పాల్గోన్నారు.

# పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ ఒకరు మృతి


కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని మాల్యాల గ్రామంలో చోటుచేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు చెప్పిన వివరాల ప్రకారం మల్యాల గ్రామానికి చెందిన కుంకిమళ్ళ సాయికుమార్ 26 ఈ సంవత్సరంమే 4న ఇల్లంతకుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన మేకమల్ల ప్రహర్ష అనే అమ్మాయితో ప్రేమ వివాహం చేసుకున్నాడు. పెళ్ళయైనప్పటి నుంచి సాయికుమార్ మామ మేకమల్ల వీరస్వామి ఎప్పుడు సాయికుమార్‌ను తిడుతూ బెదిరిస్తూ ఉండేవాడు. ఈ నెల 12న సాయికుమార్ మామ మల్యాల గ్రామానికి వచ్చి మా బిడ్డను మా ఇంటి పంపించు అంటూ ఇష్టం వచ్చినట్లు తిట్టాడు. సాయికుమారుని ప్రేమ వివాహం చేసుకున్న ప్రహర్ష కూడా మా నాన్నతో నేను పోతానంటూ అదే రోజు వెళ్లిపోయింది. దీంతో మనస్థాపన గురైన సాయికుమార్ అదే రోజు పురుగుల మందు తాగాడు. పురుగుల మందు తాగిన సాయికుమార్‌ను గమనించిన కుటుంబ సభ్యులు కాల్వశ్రీరాంపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స జరిపించారు. మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు. నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం సాయికుమార్ మృత్యువాత చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు మృతి చెందిన సాయికుమార్ కళ్ళను నిమ్స్‌లో దానం చేశారు. మృతుని తల్లిదండ్రులు నరసయ్య, సమ్మమ్మ కొడుకు మృతితో వారు రోధిస్తున్న తీరు చేసి పలువురు విచారణ వ్యక్తం చేశారు. నూతన తండ్రి నరసయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# తెలంగాణ మాల మహానాడు మండల కార్యవర్గం ఎన్నిక

చొప్పదండి ప్రభాతవార్త:



తెలంగాణ మాల మహానాడు చొప్పదండి మండల కార్యవర్గాన్ని నూతనంగా ఎన్నుకున్నారు. తెలంగాణ మాల మహానాడు జిలాల అడ్ హక్ కన్వీనర్ కాడే శంకర్ ఆద్వర్యంలో కో కన్వీనర్ ఎలుక అంజనేయులు, కన్వీనర్‌వెంకటేష్, సత్యం, జీవన్, ఆద్వర్యంలో నిర్వహించారు. చొప్పదండి మండల మాల సర్వసభ్య సమావేశానికి హజరై ఏకగ్రీవంగా మండల కార్యవర్గాన్ని ఎన్నుకుని ప్రకటన విడుదల చేశారు. మండల గౌరవ అధ్యక్షులుగా గొల్లగట్టయ్య, అధ్యక్షుడు కునమల్ల చంద్రయ్య, ఉపాధ్యాక్షులుగా బత్తుల నర్సింగం, ఎడ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఆసోద రాజయ్య, సంయుక్త కార్యదర్శులుగా కల్లెం రాజు, కనుకయ్య, కోశాధికారిగా పిట్ట నర్సయ్య, ప్రచార కార్యదర్శిగా అనంతుల శంకరయ్య, మొగురం అజయ్, గౌరవ సలహాదారు కడారి రాజలింగం, మేకల తిరుపతి, సోషల్ మీడియా కన్వీనర్ బత్తుల నరేంద్ర, కార్యవర్గ సభ్యులు మేకల సతీష్, కొత్తపెల్లి నవీన్‌కుమార్, కుక్కల శ్రీనివాస్, కట్టెకోల శ్రీనివాస్, సంబోజి నర్సింగం, బీమ లక్ష్మయ్య, తమ్మడి లక్ష్మణ్, ముద్దం కుమార్, కునమల్ల సునిల్, అంజయ్య, తదితరులు పాల్గోన్నారు.

జగిత్యాల వార్త



### మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా

# కలిసిన అంబాల ప్రభాకర్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సి వర్గీకరణ గురించి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీల సమస్యలపై సుదీర్ఘంగా రెండు గంటల పాటు చర్చించారు. ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాటం చేస్తున్న ఎస్సి వర్గీకరణ ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీల సమస్యల పోరాటం కోసం తన మద్ధతు తెలపాలని దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు)ను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కోరారు. సామాజిక కార్యకర్తగా హుజురాబాద్ నియోజకవర్గంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న అంబాల ప్రభాకర్‌ను ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ప్రత్యేకంగా అభినందించారు.

### మృతుని కుటుంబానికి నిత్యవసర

# సరుకులు అందజేత

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబ యజమాని మారం సతీష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం కుమార్‌గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఏగోలపు సదయ్యగౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి బియ్యం నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో కొండ రవి,మారం కొమురయ్య, లక్ష్మయ్య, పూలవేణి కుమార్,దాడి గోపాల్,మెండు రాజయ్య, మారం ఐలయ్య, రేచనేని శ్రీకాంత్,మారం లక్ష్మణులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పోస్టర్ ఆవిష్కరణ

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



ఎల్లం కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ కోర్స్ పోస్టర్ను ఆదివారం అబ్బాపూర్ గ్రామంలో ఆవిష్కరించారు. స్పోకెన్ ఇంగ్లీష్ కోర్స్ నేర్చుకోవాలని ఆసక్తి ఉన్నవారు లింకు ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. లింకును త్వరలో అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఈర్ల మల్లేశం,ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దండ వెంకటేశం,గ్రామ కో ఆర్డినేటర్ గన్ను సత్యనారాయణ, నాయ కులు గన్ను లక్ష్మారెడ్డి,నరసింహారెడ్డి,మాధవరెడ్డి,పప్పు కుమార్, బొమ్మన వేణి,అంజయ్య, కొమ్ము రాజేశం,మహికిరణ్,మారం నాగరాజు, నరసయ్య, మల్లయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

### జమ్మికుంట మార్కెట్ కమిటి చైర్మన్‌గా

# అంబాల లతకు అవకాశం కల్పించాలని వినతి

**- దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు)**

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా నా సతీమణి అంబాల లతకు అవకాశం కల్పించాలని తెలంగాణ తల్లి విగ్రహ సృష్టికర్త, వరంగల్ పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్, హన్మకొండ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ మారపల్లి సుధీర్ కుమార్‌లను ఆదివారం దళిత రత్న అవార్డు గ్రహీత, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల ప్రభాకర్ (ప్రభు) మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ.... జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్‌గా మహిళా రిజర్వేషన్ కావడం వలన నా సతీమణికి అన్ని అర్హతలు ఉన్నాయని, తెలంగాణ ఉద్యమం 2001న రైతు నాగిలి గుర్తు నుండి నేటి వరకు కూడా తెలంగాణ



ఉద్యమం, తెలంగాణ రాష్ట్ర సమితి టిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేస్తున్నానని తెలిపారు. కళాకారునిగా డప్పు కొడుతూ ఆటపాటలతో దరువేస్తూ తెలంగాణ ఉద్యమంలో ఒక ఉద్యమకారునిగా ఆహర్నిశలు కష్టపడుతూ నా వంతు పాత్ర పోషించడం జరిగిందన్నారు. ఒక చిత్రకారునిగా (ఆర్టిస్ట్)గా కమలాపూర్ నియోజకవర్గంలో తెలంగాణ గుర్తు గ్రామ గ్రామాన వాల్ రేటింగ్ చేస్తూ ప్రచారం చేయడంలో క్రియాశీల పాత్ర పోషించానన్నారు. ఒక జర్నలిస్ట్‌గా తెలంగాణ ఉద్యమం సమయంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఏజెయు) అనుబంధంగా తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ ధూంధాంల ద్వారా ఊరు ఊరునా ప్రజలను చైతన్యం చేస్తూ వివిధ ఛానల్లో, పత్రికలలో ప్రచారం చేయడమే కాకుండా 2009 మళ్ళీ దశ ఉద్యమం కోసం దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నియోజకవర్గం నుండి సుమారు 500 మంది జర్నలిస్ట్‌లను తీసుకువెళ్ళి ఉద్యమానికి క్రియశీల పాత్ర పోషించడం జరిగిందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, కమలాపూర్, హుజురాబాద్, శంకరపట్నం, సైదాపూర్, పెద్దపల్లి జిల్లా ఓదెల, కాల్వ శ్రీరాంపూర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి, టేకుమట్ల, చిట్యాల రైతు సోదరులతో సంబంధాలు ఉన్నాయని కావున అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

### ఒప్ప గొప్ప మార్పుకు శ్రీకారం వృత్తి

# నైపుణ్య శిక్షణా తరగతులు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**



ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఒక గొప్ప మార్పుకు శ్రీకారం అనే పేరుతో ఆర్టీసీ ఉద్యోగులందరికీ శిక్షణ తరగతులు చేపట్టినట్లు సైకాలజిస్ట్ నవీన్ అన్నారు. పట్టణంలోని కోరుట్ల డిపోలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో డిపో మేనేజర్ ప్రసూన్న లక్ష్మీ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులకు సైకాలజిస్ట్ శిక్షణ ఇప్పించామని, ఉద్యోగులతో ఉన్న పని ఒత్తిడిని ఏలా తగ్గించుకోవడం, ప్రయాణీకులతో ఎలా మర్యాదపూర్వకంగా ఉండడం, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకోవడం, మనం చేసే పనిని వివిధ రకాలుగా చేయడం అనే అంశాలపై ఈ వృత్తి నైపుణ్య శిక్షణను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపరెండెంట్ జిపి.సింగ్‌నాయక్, సెక్యూరిటీ సిబ్బంది, కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో టిడిపికి పూర్వ వైభవం

**- నియోజక వర్గ ఇంచార్జీ జంగం అంజయ్య**

**చొప్పదండి ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో టిడిపికి తిరిగి పూర్వ వైభవం వస్తుందని తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారని తెలుగుదేశం పార్టీ చొప్పదండినియోజక వర్గ ఇంచార్జీ జంగం అంజయ్య తెలిపారు. ఈమేరకు ఎన్‌టిఆర్ ట్రస్టు భవన్‌లో నియోజకవర్గ ఇంచార్జీల సమావేశంలో టిడిపి జాతీయ అద్యక్షులు నారాచంద్రబాబు నాయుడు మాట్లాడినట్లు వారుతెలిపారు. వేములవాడ టిడిపి ఇంచార్జ్ పులిరాంబాబుతో కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఫోటోను ప్రసాదాన్ని అందజేసి ఆలయం తరుఫున ఖండువా కప్పి వీరు సన్మానించారు. ఈ సందర్భంగా టిడిపి అదినేత తెలంగాణలో పూర్వ వైభవం వస్తుందని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వెగవంతం చేసి ప్రతి నియోజకవర్గం నుండి లక్షకు పైగా సభ్యత్వాలు సేకరించి చైతన్యం చేయాలని సూచించారని తెలిపారు. రాష్ట్ర పాలనపై ప్రజలు విసుకు చెందారని తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తప్పకుండా వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జీ జంగం అంజయ్య మాట్లాడుతూ చొప్పదండి నియోజక వర్గంలో పార్టీ సభ్యత్వాన్ని బారీ సంఖ్యలో చేసి పార్టీకి పూర్వ వైభావాన్ని శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు.

### బాల్య వివాహ రహిత

# తెలంగాణ నిర్మిద్దాం

**రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బొయినిపెల్లి వినోద్‌కుమార్**

**కొడిమ్యాల ప్రభాతవార్త:**



బాల్య వివాహ రహిత తెలంగాణ నిర్మిద్దామని భారతదేశంలోనే తెలంగాణను ముందుంచుదామని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బొయినిపెల్లి వినోద్‌కుమార్ అన్నారు. కైలాష్ సత్యర్థి చిల్డ్రన్‌ఫౌండేషన్, ట్రస్మా ఆధ్వర్యంలో ఆదివారం మారుమూల ప్రాంతంలోని గంగారాం తండాలో బాల్యవివాహాల నిర్మూలనపై సమావేశం నిర్వహించారు. కొవిడ్ తర్వాత బాల్యవివాహాలు ఎక్కువగా పెరిగాయని వాటిని తగ్గించే ప్రయత్నం చేయాలని దీనికోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని అన్నారు. చిన్న పిల్లలపై లైంగిక వేధింపులు జరిగినపుడు చిల్డ్రన్ ఫ్రెండ్లీ కోర్టు తెలంగాణలో మొదట ఏర్పాటుచేసిన ఘనత దక్కుతుందని అన్నారు. సామరస్యంగా సమస్యను పరిష్కరించే దిశగా వీలౌతుందని అన్నారు తెలంగాణ రాష్ట్రమంతటా ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం 1000 పాఠశాలలను ఏరాటు చేసి విద్యను అందిస్తున్నదని అన్నారు. బాల్యవివాహాలపై కొన్ని సామాజిక వర్గాలలో 18 ఏళ్ళలోపు వారు వివాహం చేసుకోవచ్చని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఆయన తప్పుబట్టారు. గిరిజన పాఠశాలను కొడిమ్యాల మండలంలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సారి బాసర ఐఐటి లో75 శాతం ఆడపిల్లలు సీట్లు సంపాదించి ముందున్నారని అన్నారు.



జగిత్యాల జిల్లా జెడ్‌పి చైర్మన్ ద్యావ వసంత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలు చేయవద్దని విద్యార్థులను చదువుకునే దిశగా ప్రోత్సహించాలని అన్నారు. చొప్పదండి ఎంఎల్ఎ రవి శంకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతమైన గంగారాం తాండాలో బాల్యవివాహాలపై సమావేశాలు ఏర్పాటు చేయడంపై ఆనందం వ్యక్తం చేశారు.బాల్య వివాహాలు జరుగకుండా చూడాలని అన్నారు. పిల్లలు చేసిన నాటికలు నృత్యాలు అలరించాయి అనంతరం క్రొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు సమావేశం బాధ్యులు చందన, జడ్‌పి ఉపాధ్యక్షులు హరిచరణ్‌రావు సర్పంచ్ భోజ్యానాయక్, ఎంపిపి స్వర్ణలత, జడ్‌పిటిసి ప్రశాంతి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు, ఎంపిటిసి సుజాత ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

## ఐఎంఎ రాష్ట్ర వర్కింగ్ కమిటి మెంబర్‌కి ఘన సన్మానం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 2న ఐఎంఎ ఎలక్షన్స్‌లో రాష్ట్ర వర్కింగ్ కమిటి మెంబర్‌గా ఎన్నికైన పట్టణానికి చెందిన ముత్యాల వెంకట్‌రెడ్డిని ఆదివారం పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు ఘనంగా సన్మానించారు. కాగా ఇట్టి ఎలక్షన్స్‌లో 450ఓట్లకు 400 ఓట్లు నమోదు కాగా ఇందులో 225ఓట్లతో రాష్ట్ర వర్కింగ్ కమిటి మెంబర్‌గా వెంకట్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బోతుకూరా రాజరెడ్డి, శ్రీదర్, డా.హిమకా, సురేంధర్, నవీన్, శ్యామ్, మంగ సతీస్, అరవింద్, రాకేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ నాయకురాలిని పరామర్శించిన నేతలు

### - ఫోన్ చేసి ఓదార్చిన కేటిఆర్

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండలంలోని మద్దికుంట గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ క్రియాశీలక నాయకురాలు కదిరే పద్మ భర్త కదిరే పర్శరాములు అనారోగ్యంతో గత ఆరు రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకున్న మంత్రి కేటిఆర్ పద్మకు ఫోన్ చేసి మాట్లాడి ఓదార్పు తెలిపారు. పార్టీ కుటుంబ సభ్యులుగా మీకు ఎప్పుడూ అండగా ఉంటామని భరోసానిచ్చారు. అలాగే ముస్తాబాద్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గాండ్ల సుమతీ, పోతుగల్ ఏయంసీ చైర్మన్ శీలం జనాబాయి, బీసీ స్టడీ సెంటర్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి, టియంయంఎస జిల్లా అధ్యక్షుడు నారాయణ, రణవేని లక్ష్మణ్, రమేశ్ వాణి తదితరులు మద్దికుంట గ్రామంలోని కదిరే పద్మ ఇంటికి వెళ్ళి పద్మను పరామర్శించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఇబ్రహీంపట్నం- ప్రభాతవార్త :

మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఇటీవల మృతిచెందిన బొడ్డు లచ్చన్న కుటుంబాన్ని జిల్లా పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పరామర్శించి దాతల సాయంతో జమ చేసిన రూ.15వేలను ఆర్థిక సాయంగా పద్మశాలిసంఘ సభ్యులతో కలిసి అందజేశారు. అలాగే రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘ అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డం మధు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపల్లి సురేష్, ఇబ్రహీంపట్నం మండల పద్మశాలి అధ్యక్షుడు చాట్ల గణేష్, సింగిల్ విండో చైర్మెన్ బాస శ్రావణ్‌కుమార్, చిలువేరి శ్రీనివాస్, వేముల శ్రీహరి, ఉడుత రాజు, గిరిష్, శ్రీధర్, శంకర్, కులాస్థులు పాల్గొన్నారు.

## మునుగోడులో ఇబ్రహీంపట్నం టిఆర్ఎస్ నాయకుల ప్రచారం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మునుగోడు నియోజకవర్గంలో జరగనున్న శాసన సభ ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం టిఆర్ఎస్ నాయకులు ఆదివారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. గెలుపు లక్ష్యంగా ప్రచారం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఇంచార్జిగా పుట్టపాకలో ఆదివారం మహిళలతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రచారంలో పాల్గొన్న టిఆర్ఎస్ నాయకులు ఏలాల దశరథ్‌రెడ్డి, తోట శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గ్రూప్1 పరీక్ష

రామగిరి, అక్టోబర్ 16, ప్రభాతవార్త



మంథని జేఎన్‌టీయూ కళాశాలలో నిర్వహించే గ్రూప్1 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీలో గల మంథని జేఎన్‌టీయూ కళాశాలలో ఆదివారం నిర్వహించిన గ్రూప్1 పరిక్ష కేందంలో మొత్తం 1382 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాయల్సి ఉండగా మొత్తం 1066 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాసినట్లు ప్రిన్స్‌పాల్ విష్ణువర్ధన్ తెలిపారు. అదే విధంగా పరీక్ష రాయడంకు అభ్యర్థులందరికీ, అలాగే దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఉమ్మడి జిల్లాలోనే ఈ పరీక్ష కేంద్రంలో అత్యధిక అభ్యర్థులు పరీక్ష రాస్తుండగా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. అలాగే ఈ పరీక్ష కేంద్రంలో జరుగుతున్న పరీక్ష తీరును రామగిరి ఎంపిడిఓ (లైజన్ అధికారి) రమేష్, రామగిరి తాసీల్దార్ రాంమోహన్, పర్యవేక్షించారు. ఈ పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా మంథని సీఐ గడిగొప్పుల సతీష్, రామగిరి ఎస్సై కటికే రవి ప్రసాద్ బందోబస్తును నిర్వహించారు

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి- డాక్టర్ ప్రవీణ్ కుమార్

ముస్తాబాద్, ప్రభాతవార్త



వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల అకాల వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు వివిధ జాగ్రత్తలు పాటించాలని మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ప్రజలకు సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని వాడి పడేసిన కూలర్లు, కొబ్బరి బొండాలు, పాత టైర్లు, వర్షపు నీరు నిల్వ ఉండడానికి కారణమయ్యే ఏ పనికిరాని వస్తువులను ఇంటి పరిసర ప్రాంతాలలో లేకుండా జాగ్రత్త పడాలని, లేదంటే వాటిలో వర్షపు నీరు చేరి నిల్వ ఉంటే మూడు రోజుల్లోగా లార్వా తయారవుతుందని తద్వారా డెంగ్యూ దోమల వ్యాప్తి పెరిగే అవకాశం ఉంటుంది కాబట్టి ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఇలాంటి సీజనల్‌లో వైరల్ ఫీవర్లు వచ్చే అవకాశం కూడా ఉంటుందని ప్రజలు తగిన జాగ్రత్తలు పాటిస్తే వ్యాధులు దరిచేరవని అన్నారు.

## చేపలు మరణించి యువ రైతుకు నష్టం

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండలంలోని బదనకల్ గ్రామంలో యువకులకు ఆదర్శంగా నిలిచేలా ఎయంసి డైరెక్టర్ చిగురు నరేష్ తన కున్న వ్యవసాయ భూమిలో ఎప్పటికప్పుడు సీజన్‌ను బట్టి రకరకాల పంటలను పండిస్తూ వ్యవసాయం దండగా కాదు పండగా అనే విధంగా స్వయంగా కష్టపడుతూ గ్రామంలో వ్యవసాయం చేస్తూ యువ రైతులకు ఆదర్శంగా నిలిచిన నరేష్ మరో అడుగు ముందుకేసి తన వ్యవసాయ క్షేత్రంలోనే ఫిష్ ఫామింగ్ మొదలు పెట్టాడు. దాదాపు రెండు నెలల కాలం గడిచింది. చేపలు వృద్ధి చెందుతున్నాయి. మరో పదిహేను రోజుల్లో చేపల అమ్మకం మొదలు పెడదాం అనుకుంటున్న తరుణంలో సుమారు కిలో బరువు పెరిగిన చేపలు రెండు రోజులుగా చనిపోసాగాయి. దాంతో ఒక లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిం ఉంటుందని ఇప్పటికి ఆరు నుండి ఏడు టన్నుల చేపలను పడేయడం జరిగిందని ఎక్కడ లోపం జరిగిందో అర్థం కావడం లేదని స్వంతంగా తనకు తోచిన విధంగా చేపల పెంపకం చేయడంతో ఏదైఎనా లోపం జరిగి ఉండవచ్చని అభిప్రాయపడుతున్నాని అన్నారు. విష ప్రయోగం ఏమైనా జరిగి ఉంటుందా అని అడుగగా నాకు ఎవరూ శత్రువులు లేరని అలా జరగడానికి ఆస్కారం ఉండదని అనుకుంటున్నానన్నారు. ఇంతటితో నిరుత్సాహపడకుండా సక్సెస్ చూసే వరకు మళ్ళీ ప్రయత్నిస్తానని యువరైతు ధీమా వ్యక్తం చేశారు.



## ప్రజా పాలనలో కేసీఆర్ ఘోర వైఫల్యం

### - వైఎస్ ఆర్టీపి ఉమ్మడి జిల్లా ఇంచార్జి అనిల్

ఎలిగేడు,ప్రభాతవార్త :

రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్టీపి పార్టీ తెలంగాణాలో అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జీ బెజ్జంకి అనిల్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్లో కో ఆర్డినేటర్ ఎద్దు లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వైఎస్ ఆర్టీపి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ,పథకాల అమలు,ప్రజలు సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండుగడుతూ గ్రామాస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పండిన పంటకు గిట్టుబాటు ధర, పంట నష్టపరిహారం చెల్లించక పోవడం, దళితులకు మూడెకరాల భూమి హామీ వంటి వాటిపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. అనంతరం రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నగేష్ మాట్లాడుతూ కేసీఆర్ నియంతృత్వపాలన ఫలితంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయిందని, ప్రజలను అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత టిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రానికి మొదటి మహిళా ముఖ్యమంత్రిగా శర్మిల రికార్డు సృష్టించబోతోందని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో రామగుండం,మంథని మండలాల కోఆర్డినేటర్లు జమ్మిబాబు,వినోద్,చంద్రారెడ్డి,కొమ్ము రాజన్న,ముత్యం రాజయ్య, రమేష్, పాలకుర్తి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఫోరం కమిటీల ఎన్నిక

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఆదివారం రోజున పెద్దపల్లి కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరనం పెద్దపల్లి జిల్లా కార్యవర్గ కమిటీని రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు కమిటీ సభ్యులతో కలిసి అధికారికంగా ప్రకటించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం 2001 అనేక పోరాటాలు చేసి ఆర్థికంగా చాలా నష్టపోయామని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇకనైనా తమను గుర్తించి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. మరియు అనేక పోరాటాల ద్వారా ఏర్పడ్డా ఈ రాష్ట్రంలో రాష్ట్రం కోసం కష్టపడే ప్రతి ఉద్యమకారుడుకి నెలకు 25వేల పెన్షన్



ఇవ్వాలని,స్వతంత్ర సమరయోధుడుగా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు కార్డు ఇవ్వాలని కోరారు. జార్ఖండ్ రాష్ట్రంలో ఎలాగైతే ఉద్యమకారులను గుర్తించారో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా గుర్తించి సంక్షేమ పథకాలలో 20శాతం వాటా కేటాయించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇకనైనా ఉద్యమకారులను పిలిచి మాట్లాడి ఉద్యమ కారులకు న్యాయం చేస్తే రానున్న ఎలక్షన్‌లో ఉద్యమ కారులంతా కేసీఆర్‌కి అండగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల గట్టయ్య, తబరేజ్ఖాన్,నూనె రాజేష్,పారుపల్లి సంజయ్ కుమార్, మాడ నారాయణరెడ్డి, పెంచల మల్లయ్య, కలువల తిరుపతి, మంథని సంపత్, జాందారి సుధాకర్, పోతి జ్యోతి రెడ్డి,పెంచల మల్లయ్య, కలువల తిరుపతి,మంథని సంపత్, జాందారి సుధాకర్, పోతి జ్యోతి రెడ్డి,బండ నిఖిల్‌కుమార్,జంగం కొమురయ్యయాదవ్,సామ రాజేందర్,గగొల రాజిరెడ్డి,తిరుపతిరెడ్డి, చింతకుంట వెంకటరెడ్డి, బత్తుల శంకర్, పల్లె రాజయ్య, మద్దూరి బాలయ్య, విజ్ కుమార్, సందీప్ పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సుద్దాల పరామర్శ

**రామడుగు ప్రభాతవార్త:**



మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గ్రామ పంచాయితీ పంప్ ఆపరేటర్ దుట శంకరయ్య ఇటివలే గుండెపోటుతో మరణించగా ఆదివారం బాదిత కుటుంబాన్ని మాజీ మంత్రి సుద్దాల దేవయ్య పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి, దుర్గంరాజేశం, యువమోర్చా మండల అద్యక్షులు దురుశెట్టి రమేష్, దళిత మోర్చా మండల అద్యక్షులు చంటి జితేందర్, సీనియర్ నాయకులు జిట్టవేణి అంజిబాబు, ముదిగంటి బాపురెడ్డి, బండారి శంకర్ తదితరులు పాల్గోన్నారు.

## ప్లాస్టిక్ వద్దు క్యారి బ్యాగ్ ముద్దు

**రామడుగు ప్రబాతవార్త:**



ప్లాస్టిక్ కవర్లతో ప్రాణాంతక వ్యాదులు వస్తాయని అందుకోసం ప్రజలు ప్లాస్టిక్ వాడకుండా క్యారి బ్యాగులను వాడాలని గోపాల్‌రావుపేట సర్పంచ్ కర్ర సత్యప్రసన్న వెంకట రాంరెడ్డి కోరారు. అదివారం గ్రామంలో మటన్, చికెన్ దుకాణాలను సందర్శించి వినియోగదారులకు ప్లాస్టిక్ బ్యాగులను వాడకూడదని అవగాహన కల్పించారు. ఈసందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్లాస్టిక్‌ను నిషేదించినప్పటికి ప్రత్యామ్నయ చర్యలు చేపట్టడం లేదని గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే పోలీస్‌లు డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టిన విధంగా ఒకసారి వాడిన ప్లాస్టిక్‌ను వాడేవారిపై కేసులు నమోదు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థి బంగారు భవితకు తొలిమెట్టు

**నెక్కొండ, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

మండలంలోని చంద్రుగొండ కాంప్లెక్స్‌లో ప్రాథమిక పాటశాలలైన చంద్రుగొండ, గొల్లపల్లి, గేటుపల్లి, మూడుతండా, పాఠశాలలను మండల నోడల్ ఆఫీసర్ ఉంద్రాతి సుజన్‌తేజా తొలిమెట్టు కార్యక్రమాలను వాటి అభివృద్ధిని పర్యవేక్షించారు. వీరు తరగతి గది బోధనలను ప్రత్యక్షంగా పాఠ్యప్రణాళికను రూపొందించుకొని తగిన టీఎల్ఎం ఉపయోగిస్తూ కృత్యాధార బోధన చేపట్టాలని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తొలిమెట్టు ఎంతో ఉపయోగపడుతుందని వీరు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు రమేష్, దేవేందర్, శ్రీనివాసచారిలు పాల్గొన్నారు.

## మునుగోడు ప్రచారంలో గటిక

**నెక్కొండ, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

మునుగోడు నియోజకవర్గంలో చౌటుప్పల్ ఇంచార్జి రేవూరి ప్రకాష్‌రెడ్డి నాయకత్వంలో 37వ డివిజన్ ఇంచార్జి మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో రాజగోపాల్‌రెడ్డి గెలుపు కొరకు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న నెక్కొండ బిజెపి నాయకులు శ్రీరంగం శ్రీనివాస్, అంబాల రాంగోపాల్, కాసు మల్లికార్జున్, దేవనబోయిన విజేందర్‌యాదవ్, చౌటుప్పల్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఊడ్గుల

**నల్లబెల్లి, అక్టోబర్ 16, ప్రభాతవాం**

మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన మైలగాని శివయ్య ఇటీవల అనారోగ్యానికి గురికాగా సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్ బాదితుని వద్దకు చేరుకొని ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జిలు ఇంగ్లీ శివాజీ, మామిండ్ల మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



## బస్టాండ్ ప్రారంభానికి నేడు మంత్రి రాక




**చెన్నారావుపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్టాండ్ ప్రారంభానికి రాష్ట్ర పౌరసరఫరాలు, బీసీ సంక్షేమ శాఖా మంత్రి గంగుల కమలాకర్ వచ్చినట్లు నిర్వాహకులు వేములపల్లి రాజు తెలిపారు. స్థానిక పాతముగ్ధుంపురం గ్రామంలో ప్రయాణికుల సౌకర్యార్థం నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారిపై ఇదే గ్రామానికి చెందిన వేములపల్లి మొగిళి మోమోరియల్ ఫౌండేషన్ పేరా హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు వేములపల్లి రాజు ఆధ్వర్యంలో గత ఆగస్టు 20న నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా నిర్మానానికి భూమిపూజ చేయించారు. నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి అయి ప్రారంభానికి సిద్దం చేశారు. ఇందుకు గాను ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి వస్తున్నందున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజు పేర్కొన్నారు.

## సమాచార హక్కు అందరి బాధ్యత



**నల్లబెల్లి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సంస్థ అమల్లోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో రాష్ట్ర కమిటి ఆదేశానుసారం డివిజన్ అధ్యక్షులు హింగోలి అశోక్‌రావు అధ్యక్షతన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంలో ప్రజలకు రక్షణ కల్పించడంతో పాటు చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని జవాబుదారి తనంపై మరింత పారదర్శకత పెరిగిందని ఆయన పేర్కొన్నారు. అవినీతి రహిత పాలనకై ప్రతి వ్యక్తి అవగాహన కలిగి ఉండాలని ఈ నేపథ్యంలో సమాచార హక్కుచట్టం పట్ల ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కమిటీ సభ్యులు కేక్‌కట్ చేసి మిఠాయిల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఇందులో ప్రధాన కార్యదర్శి మేడిపల్లి సుధాకర్, డివిజన్ యూత్ అధ్యక్షులు అడ్డ సతీష్, మండల అధ్యక్షులు రగుసాల నగేష్, అనుముల నరేష్, పోలె యువరాజు, సంతోష్, ఈద సురేందర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలుగా శైలజ

**ఖానాపురం, అక్టోబర్ 16, ప్రభాతవార్త**



బిఆర్ఎస్ పార్టీ మహిళా మండల కమిటీ ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య తెలిపారు. మహిళా మండల పార్టీ అధ్యక్షురాలుగా కుందనపల్లి శైలజ ప్రధాన కార్యదర్శిగా కాంతమ్మ, ఉపాధ్యక్షురాలుగా సుగుణలను ఎన్నుకొని నియామక పత్రాలను ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బోడ పూలు, భారతి, ఉపసర్పంచ్ మేడిద కుమార్‌లతో పాటు రమేష్, నాగార్జున్‌రెడ్డితో పాటు పాల్గొన్నారు.

## శివరామశాస్త్రీకి నివాళ్లర్పించిన దొంతి

**నెక్కొండ, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన బూరుగుపల్లి శివరామశాస్త్రి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల పార్టీ అధ్కక్షులు బక్కి అవోక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రాచకొండ రఘు, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు రావుల మైపాల్‌రెడ్డి, సింగం పశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితులకు అండ సీఎం రిలీఫ్‌ఫండ్

### ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



**నర్సంపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

అనారోగ్య బాధితులకు సీఎం రిలీఫ్‌ఫండ్ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం సీఎం క్యాంపు కార్యాలయంలో రూ.6లక్షల 50వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణి చేశారు. వైద్యం చేయించుకునే ఆర్థిక స్థోమత లేని ఎంతో మంది నిరుపేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ వరంలా మారింది. ఆరోగ్యశ్రీ పథకం కింద వర్తించని అనేక రోగాలకు సీఎం రిలీఫ్‌ఫండ్ అండ్ ఎల్‌వోసీ ద్వారా వైద్యం చేయించుకోవచ్చున్నారు. తెల్ల రేషన్ కార్డు (లేదా) ఫుడ్ సెక్యూరిటీ కార్డు ఉన్న పేదవారు సీఎం రిలీఫ్ ఫండ్‌కి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. నేడు నర్సంపేట నియోజకవర్గానికి చెందిన 14మంది లబ్ధిదారులకు రూ.6లక్షల50వేల విలువైన సీఎంఆర్ఎస్ చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, ఆర్ఎస్ఎస్ కన్వీనర్లు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కర్నాటక మంత్రికి సంస్కృతి ఫౌండేషన్ ఆహ్వానం



**చెన్నారావుపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

సంస్కృతి ఫౌండేషన్ చేపడుతున్న పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలంటూ ఆ సంస్థ చైర్మన్ నన్నెం రాజ్యలక్ష్మీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాసులు కర్నాటక మంత్రికి విన్నవించుకున్నారు. సంస్కృతి ఫౌండేషన్ తమ కార్యక్రమాలను కర్ణాటక రాష్ట్రంలో చేపడుతున్న నేపథ్యంలో ఇందుకు రావాలంటూ నిర్వాహకులు ఆ రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి ఆరాగా జ్ఞానేంద్రను కలిసి ఆహ్వానించి పలు విషయాలపై చర్చించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి వచ్చేందుకు అంగీకరించినట్లు వారు పేర్కొన్నారు.

## ఇంటి నిర్మాణానికి గ్రామస్తులు ఆర్థికసహాయం



**నర్సంపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

మండలంలోని ముగ్ధుంపురం గ్రామంలోని కోట రాజు అనే గ్రామస్తుడికి తల్లిదండ్రులకు అకాలంగా మృతిచెందగా రాజు అంగవైకల్యంతో ఒంటరిగా జీవిస్తూ కాలం సాగిస్తున్న క్రమంలో తన ఇల్లు కృంగిపోవడంతో చూసి చెలించిన గ్రామస్తులు తనకు ఆర్థిక సాయంగా ఇంటిపై కప్పు (రేకుల) నిర్మాణానికై 14వేల రూపాయలు, 50 కిలోల బియ్యం, తదితర సామాన్యులు అందించారు. ఆర్థిక సాయం అందించిన వారిలో కృపాకర్, పెండ్యాల ప్రభాకర్, చందావత్ ఈర్య, చల్ల రామచందర్‌రెడ్డి, చింతకాయల మహేందర్, బైరగోని రాజు, వెల్దండి జ్యోతిబాస్, ఎగ్గడి సదానందం, మండ కార్తీక్‌గౌడ్, ఇరుకు రవీందర్, కోల రాజుకుమార్, పెండ్యాల సదానందం, వెల్దండి మధు, వెద్దండి మార్కండేయ, సింగం భాస్కర్ పాల్గొన్నారు.

## దేశ రక్షణ రంగాన్ని అగ్రపథంలో నిలిపిన మహోన్నత వ్యక్తి ఎపిజె అబ్దుల్ కలాం

గోదావరిఖని, ప్రభాతవార్త.



దేశ రక్షణ రంగాన్ని అగ్రపథంలో నిలిపిన మహోన్నత వ్యక్తి మాజీ రాష్ట్రపతి, అంతరిక్షా శాస్త్రవేత్త ఎపిజె అబ్దుల్ కలాం అని పలువురు వక్తలు కొనియాడారు. భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలను పురస్కరించుకొని నగర పాలక సంస్థ కార్యాలయంలో అబ్దుల్ కలాం చిత్ర పటానికి మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కమీషనర్ బి.సుమన్ రావులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జనగామ కవిత సరోజిని, కొలిపాక సుజాత, శంకర్ నాయక్, బాలరాజ్‌కుమార్, కన్నూరి సతీష్, ఐత శివ కుమార్, దాతు శ్రీనివాస్, సాగంటి శంకర్, నాయకులు సలీం, నీల గణేష్, డిప్యూటీ కమీషనర్ నారాయణ రావు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు. అదేవిధంగా అడ్డగుంటపల్లి చౌరస్తాలో దాసరి విజయ్ ఆధ్వర్యంలో ఎపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలను 100 మంది విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ రామగుండం ఇన్‌ఛార్జి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, మైనారిటీ సెల్ అధక్షులు ఖాజా నజీమోద్దిన్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నజీమ్, మేకల పోశం, మహ్మద్ షఫీ, కల్వల రంజిత్, గాదె సుధాకర్, మడ్డి తిరుపతి, బరుపటి శ్రీనివాస్, దొరిశెట్టి శ్యాంసుందర్, మాస్కం భాస్కర్, రాజశేఖర్ తదితరులున్నారు

## జోడో పాదయాత్రలో రాహూల్‌గాంధీ ప్రశంసల

**అందుకున్న మంథని యువకుడు**

మంథని - ప్రభాతవార్త



కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారతజోడో పాదయాత్రను నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ అధినేత రాహూల్‌గాంధీ పాదయాత్ర వెయ్యి కిలోమీటర్లు చేరిన సందర్బంగా కర్నాటక రాష్ట్రంలోని బళ్లారి వద్ద మంథని యువకుడు సింగారపు శివరామకృష్ణ వేసిన త్రీడీ పేయింటింగ్ ద్వార కర్నాటక రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జీ మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సా ్వగతం పలికారు. శనివారం బళ్లారి వద్ద రాహూల్‌గాంధీ పాదయాత్ర సందర్బంగా మంథనికి చెందిన మాజీ ఎంపిటిసి సింగారపు కిష్టయ్య తనయుడు త్రీడీ పేయింటర్ డాక్టర్ సింగారపు శివరామకృష్ణ ప్రత్యేకంగా వేసిన త్రీడీ చిత్రాన్ని చూసిన రాహూల్‌గాంధీ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కాగా త్రీడీ చిత్రం గురించి శివరామకృష్ణ గురించి కర్నాటక కాంగ్రెస్ ఇంఛార్జీ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రాహూల్‌గాంధీకి వివరించారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ అధినేత రాహూల్‌గాంధీ త్రీడీ పేయింటర్ శివరామకృష్ణను ప్రత్యేకంగా అభినందించారు. కాగా భారత్‌జోడో పాదయాత్రలో భాగంగా రాహూల్‌గాంధీకి త్రీడీ పేయింటింగ్ ద్వార అపూర్వ స్వాగతం పలికిన మంథని కి చెందిన శివరామకృష్ణను పలువురు అభినందిస్తున్నారు.

## వ్యవసాయ పరికరాల అద్దెకేంద్రం ప్రారంభం

మంథని రూరల్ - ప్రభాతవార్త



మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్త, పల్లె వెలుగు గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ పరిక రాలు,యంత్రాల అది ్దకేంద్రాన్ని సర్పంచ్ చెన్నవేన సదానందం శనివారం ప్రారంభించారు. ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండేవిదంగా వ్యవసాయ పరికరాలు, యంత్రాలు అద్దెకు తీసుకునే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని రైతులు సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## గాజులపల్లిలో ఆహారభద్రత దినోత్సవ వేడుకలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలంలోని గాజుపల్లి గ్రామంలో శనివారం జాతీయ ఆహార భధ్రతాదినోత్సవాన్ని సర్పంచ్ కారెంగుల సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర ్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నాణ్యమైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అప్పుడే అందరు ఆరోగ్యంగా ఉంటారని ఆయన అన్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రాల ద్వార చిన్నారులకు పౌష్టికాహరాన్ని అందిస్తున్నారని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శేషయ్యసూరి, ఎపివో సదానందం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిరంజన్‌రెడ్డి, చైర్మన్ బూడిద ప్రకాశ్, కార్యదర్శి రాజేందర్, అంగన్‌వాడీ టీచర్ సునిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వభూమ కబ్జాపై బహిరంగచీ విచారణకు నోటీసులు జారీ

**- హైకోర్టు ఆదేశాల మేరకు స్పందించిన రెవెన్యూశాఖ**

మంథని - ప్రభాతవార్త



మంథని ముని ్సపల్ పరిధిలోని గంగాపురి వద్ద ఉన్న సర్వేనంబర్ 991 ప్రభుత్వ గాయిరాన్ భూమి కబ్జాపైన బహిరంగ విచారణకు హైకోర్టు ఆదేశాల మేరకు రెవెన్యూ అది కారులు నోటీసులు జారీచేశారు. గంగాపురి సమీపం లోని సర్వేనంబర్ 991 గాయిరాన్ భూమి 2ఎకరాల 21గుంటల భూమి ఆన్యాక్రాంతం పైన వివిద స్థాయిలో మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ ఆధారాలతో ఫిర్యాదు చేయగా అప్పటి తాహాసీల్దార్ ప్రాథమిక విచారణ జరిపి అట్టి భూమిని రిజిస్ట్రేషన్ చేయరాదని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. కాగా ఇట్టిభూమిని ప్రభుత్వం స్వాధీనంచేసుకుని ప్రభుత్వ, ప్రజల అవసరాల కోసం వినియోగించుకునే విధంగా ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టులో ప్రజాప్రయోజనాల వాజ్యం వేయటంతో దీనిపైన రెవెన్యూ అధికారులు కౌంటన్ దాఖలు చేయటానికి ఇట్టి భూమిపైన ఎవరిదగ్గర ఎలాంటి ఆధారాలు ఉన్నాయో తెలుపాలని కోరుతూ 15వ తేదీలోపు వివరాలు అందించాలని అట్టిస్థలంలోని ఒక చెట్టుకు నోటీసును కట్టారు. కాగా విలువైన గాయిరాన్ భూమి విచారణ తరువాత

## ఆమ్ ఆద్మీపార్టీ సామాన్యుల పారీ

మంథని రూరల్ - ప్రభాతవార్త



సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు బూడిద తిరుపతి శనివారం ఆమ్ ఆద్మీపార్టీలో చేరారు. శనివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఆయన ఆమ్ ఆద్మీపార్టీ పెద్ద్దపల్లి పార్లమెంటు కన్వీనర్ మాలెం మధు సమక్షంలో చేరాడు. ఈ సందర ్భంగా మాలెం మధు మాట్లాడుతూ ఆమ్ ఆద్మీపార్టీ సామాన్యుల పార్టీ అని అవినీతి లేని పాలన అందించటానికి ఆమ్ ఆద్మీపార్టీ ముందుకు సాగుతుందన్నారు. పార్టీలో చేరిన బూడిద తిరుపతిని ఆయన అభినందించారు. ఈ సందర్బంగా తిరుపతి మాట్లాడుతూ తనపైన నమ్మకంతో ఆమ్ ఆద్మీపార్టీలో చేర్చుకున్నందుకు పార్లమెంటు కన్వీనర్ మాలెం మధుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆమ్ ఆద్మీపార్టీని గ్రామస్థాయిలోకి తీసుకెల్లటానికి తనవంతుగా కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, సర్వర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్న సీతారామాంజనేయ దేవాలయంలో విగ్రహాల వితరణకు హామీ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న సీతారామాంజనేయ దేవాలయంలో విగ్రహాలను ఇచ్చేందుకు దాతలు ముందుకు వచ్చారు. ఇదే గ్రామానికి చెందిన కీ॥శే సముద్రాల రాజవీరు కమలమ్మ కుమారులు కీ॥శే సముద్రాల లింగమూర్తి, సముద్రాల రమణయ్య, సముద్రాల రాజబాపుల కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లో ఉంటున్న వ్యాపార వేత్త సముద్రాల సత్యనారాయణ, ఖమ్మంపల్లి సర్పంచ్, ఆలయ కమిటీ అధ్యక్షులు సముద్రాల రమేష్, సముద్రాల శ్రీనివాస్‌లు ఆలయంలో సీతారాములు, లక్ష్మణ, ఆంజనేయ స్వామి విగ్రహాలతోపాటు గర్భగుడికి దర్వాజకు అయ్యే ఖర్చులు సుమారు 4 నుంచి 5లక్షల వరకు విరాళం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు వారిని అభినందించారు.

## విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరం



ముత్తారం, ప్రభాతవార్త.

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని ప్రగతి విద్యాలయం కరస్పాండెంట్ గాండ్ల మల్లయ్య అన్నారు. ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో శనివారం ప్రగతి విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులకు కబడ్డీ, కోకో తదితర ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు క్రీడలు మానసికోల్లాసాన్ని కల్పించడమే కాకుండా శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, దేవేందర్, యాసిన్, సుమలత, మమత తదితరులున్నారు. చీ

## విద్యార్థులు కుష్టు వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

**మండల వైద్యాధికారి డాక్టర్ కొట్టెకుమార్**

ముత్తారం, ప్రభాతవార్త.



విద్యార్థులు కుష్టు వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని మండల ఇన్‌ఛార్జి వైద్యాధికారి డాక్టర్ కొట్టెకుమార్ అన్నారు. శనివారం మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాతోపాటు మోడల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధిని ఎలా గుర్తించడం, దాని నిర్మూలనపై విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కమల, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, వైద్య సిబ్బంది వీరేశం, లక్ష్మి, వరలక్ష్మి, మిట్ట శ్రీనివాస్, పసుల శ్రీనివాస్, ఆశా వర్కర్లతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోతారంలో పరిశుభ్రత దినోత్సవ వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం పోతారం ప్రభుత్వ పాఠ శాలలో ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవాన్ని పచ్చీర స్కరించుకొని విద్యా ర్థులకు పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్‌కుమార్ విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి ఎఎన్ఎం కళావతి, అంగన్‌వాడీ కార్యకర్త శోభారాణి, ఆశా కార్యకర్త జోష్ణ, పాఠశాల ఉపాధ్యాయులున్నారు.

# పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయానికి సమాచార కమీషన్ నోటీసులు

**- ఈనెల 18న విచారణకు హాజరుకావాలని ఆదేశాలు**

మంథని - ప్రభాతవార్త

సమాచార హక్కు కింద అడిగిన సమాచారాన్ని ఇవ్వటానికి సకాలంలో స్పందించనని కారణంగా రాష్ట్ర సమాచార కమీషన్‌ను ఆశ్రయించటంతో ఈనెల 18న జిల్లా కలెక్టర్ కార్యాలయం అప్పిలేట్ అధికారి స్వయంగా కమీషన్ ఎదుట విచారణకు హాజరుకావాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఫిర్యాదుదారుడు ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలు ఈవిధంగా ఉన్నాయి మంథని మున్సిపల్‌కు సంబంధించి శ్రీపాదకాలనిలోని సర్వేనంబర్ 131లో గంగాపురి వద్ద సర్వేనంబర్ 991లోని ప్రభుత్వ గైరాయిన్ భూమి ఆక్రమణపై చేసిన ఫిర్యాదుపై తీసుకున్న చర్యల నివేదిక ప్రతులు అదేవిధంగా మంథని మండలంలో జరిగిన ఉపాధిహామి అక్రమాలపైన చేసిన ఫిర్యాదులపైన తీసుకున్న చర్యలు జిల్లాలో జరిగిన రోడు ప్రమాదాలపై ఓవర్‌లోడ్ నియంత్రణపై వచ్చిన ఫిర్యాదుల వ ఇవవరాలు విషయాలపై సమాచారం కోరుతూ 2021 నవంబర్ 9న కలెక్టర్ కార్యాలయంలోని పౌర సమాచార అధికారికి ధరఖాస్తు చేసినను స్పందించలేదని ఫిర్యాదు దారుడు పేర్కొన్నారు. సంబధిత అధికారి స్పందించక పోవటంతో కలెక్టర్



కార్యాలయం లోని అప్పిలేట్ అధికారికి 2022 జనవరి 11న అప్పీలు చేసినను పూర్తి సమాచారం ఇవ్వలేదని ఆయన తెలిపారు. దీనిపైన రాష్ట్ర సమాచార కమీ షన్‌కు అప్పీల్ చేయగా స్పంది ంచిన కమీషన్ అక్టోబర్ 18న కలెక్టర్ కార్యాలయంలోని పౌర సమాచార అధికారిని, అప్పిలేట్ అధికారిని స్వయంగా కమీషన్ ఎదుట హాజరుకావాలని ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. స్పందించి నోటీసులు జారీచేసి సమాచార కమీషన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఆకాల వర్షానికి నేల వాలిన వరి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శనివారం రాత్రి కురిసిన వర్షానికి ఆరుగాలం కష్టపడి పెట్టుబడి పెట్టిన వరి పంట రైతుకు చేతికి వచ్చే సమయంలో వందల ఎకరాల పంట నేల వాలింది. దీంతో చేతికి అందిన పంట నోటికి అందకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం కురిసిన వర్షానికి మండల కేంద్రానికి చెందిన చెప్పాల వినోద్ అనే రైతు వరి పంట పూర్తిగా నీలమట్టమైంది. పెట్టిన పెట్టుబడి కూడా రాకుండా పోయిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత వ్యవసాయ అధికారులతో పంట నష్టపరిహారంపై క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిహారం అందేలా చూడాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

## మార్కెట్ కమిటీ కోసం స్థలం ఏర్పాటు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంతో నూతన వ్యవసాయ మార్కెట్ యార్డు కోసం కోరుట్ల ఎమె ౖల్యే విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు ఆర్డీఓ, తహశీల్దార్‌ల సమ క్షంలో స్థల పరిశీలన చేసి రైతులకు చూపించారు. కాగా రైతులు జేసీబీ పంపించి స్థలాన్ని శుభ్రం చేయించామని, మార్కెట్ యార్డు కేటా యించిన సందర్భంగా రైతులు భూమిపూజ చేశారు. భూకే టాయి ంపుకు సహకరించిన ఎమె ౖల్యే విద్యా సాగర్‌రావు, మున్సి పల్ చైర్మెన్ అన్నం లావణ్య అనీల్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు,

## డిజిటల్ బ్యాంక్ సేవలను సద్వినియెగించుకోవాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎస్‌బిఐ బ్యాంక్ సేవాలు మరింత మేరుగైన సేవలను పొందవచ్చుఅని అదిలాబాద్ ఎంపి సోయం బాపురావు అన్నారు.అదివారం జిల్లా కేంద్రంలో వర్చువల్ ద్వారా ప్రధాని మోడి ఎస్‌బిఐ సేవలను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా అదిలాబాద్ ఎంపి సోయంబాపు రావు హాజరయ్యారు.అనంతరం ఎంపి మాట్లాడుతూ బ్యాంక్ సేవాలు 24గంటలు పొందవచ్చని తెలిపారు.ప్రధాని మోడి అజాద్ అమృత మహోత్సవంలో భాగంగా దేశ వ్యాప్తంగా 75 జిల్లాలో డిజిటల్ సేవలను వర్చువల్ ద్వారా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. డిజిటల్ బ్యాంక్ ద్వారా వెంటనే స్వయంగా ఖాతను పొందవచ్చని అన్నారు.గతంలో బ్యాంక్ సేవలు పొందలంటే ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పొందడం జరిగిందన్నారు.డిజిటల్ ద్వారా 24 గంటలు సేవలు పొందడం జరు గుతుందని తెలిపారు. రాబోయె రోజుల్లో డిజిటల్ కరెన్సి సేవలను అందుబాటులోకి తెవడం జరుగుతుందని తెలిపారు.డిజిటల్ ద్వారా గ్యాస్,కరెంట్,పోన్ బిల్లు లాంటి వి కట్టవచ్చని అన్నారు.11 పబ్లిక్ బ్యాంక్‌లు,12 ప్రవేటు సెక్టర్ బ్యాంక్ సేవలు పొందవచ్చని అన్నారు.క్యాష్ విత్‌డ్రాలు,ఖాత ప్రారంభం, ఎఫ్‌డి, అర్‌డి, డిజిటల్ డిజిటల్ లోన్‌లు,పాస్‌బుక్ ప్రిటింగ్, పండ్ ట్రాన్స్‌పర్ లాంటి సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఎస్‌బిఐ మేనేజింగ్ డైరెక్టర్ స్వామినాథ్,ఎస్‌బిఐ జనరల్ మేనేజర్ దేబాశిష్



మిత్ర,డిప్యూటి జనరల్ మేనేజర్ రవీంద్ర ఎస్‌బిఐ రీజినల్ మేనేజర్ రవిశేఖర్, జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ,అదనపు కలెక్టర్ సత్యప్రసాద్,వార్డు కౌన్సిలర్ జాగిరి శైలు,ఎస్‌బిఐ డిబియు సిరిసిల్ల చీఫ్ అపరేటింగ్ ఆపిసర్ ప్రవిన్,గోలి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పసిరికల మందు షాపులపై మెరుపుదాడులు

**నకిలీ మందులు వాడీ మోసపోవద్దు**

**పెద్ద మొత్తంలో నకిలీ మందుల పట్టివేత**

రాయికల్, ప్రభాతవార్త



నకిలీ మందులు వాడి ప్రజలు మోసపోవద్దని, నకిలీ మందులు తయారు చేసినా, విక్రయించినా చర్యలు తీసుకుంటామని ఆయూష్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వరంగల్ రవి నాయక్ రాథోడ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా డ్రగ్ ఇన్స్‌పెక్టర్ అమర్‌నాథ్‌లు అన్నారు. మండలంలోని రామాజీపేట్ గ్రామంలో పసిరికల మందు షాపులపై ఆయూష్ శాఖ అధికారులు స్థానిక పోలీసుల బందోబస్తు మధ్య మెరుపు దాడులు నిర్వహించి, పెద్దమొత్తంలో నకిలీ మందులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాజీపేట్ గ్రామంలో పసిరికల లక్షణాలు ఉన్న వాళ్లకి ఆయుర్వేద వైద్యం పేరుతో నకిలీ కంటిమందును అక్రమంగా పంపిణీ చేస్తున్నారని అదికారులు అక్రమ పసిరికల మందుల దుకాణాలపై మెరుపుదాడులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో మూడు చోట్ల మందు అమ్ముతున్న వారిని చూసి అధికారులు ఆశ్చర్యానికి గురయ్యామని, మందు సీసాలతో పాటూ నగదు స్వాధీనం చేసుకొని సీజ్ చేసి వాటిని పోలీసులకు అప్ప గించామ న్నారు. అనేక సంవత్స రాలుగా యదేచ్ఛగా సాగుతున్న దందాలో దళారులు కోట్ల రూపాయలు సంపాదించారని, పసిరికలు తగ్గుతాయని ప్రచారం చేస్తూ అమాయక ప్రజలు అవసరాన్ని క్యాస్ చేసుకుంటున్నారని అధికారులు వెల్లడించారు. ప్రజలు ఇలాంటి మందులు అర్హత ఉన్న అయుర్వేదిక్ వైద్యుల దగ్గర మాత్రమే తీసుకోవాలని, ఎలాంటి అర్హత లేని తయారు చేసి ప్రజలకు ఇవ్వడంతో అనేక వైద్య పరమైన సమస ్యలు తలెత్తే అవకాశాలున్నాయన్నారు. ఇట్టి నాటుమందును తయారీ, విక్రయ నిర్వాహకులపై కేసు నమోదు చేస్తున్నామన్నారు. ఈ దాడుల్లో ఆయూష్ శాఖ అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

## పెగడపల్లి ఉపాధ్యాయునికి రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగాల లచ్చయ్య రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఆందుకున్నారు. ఆవిష్కార్ పౌండేషన్ ఇండియా మహరాష్ట్ర ఎన్‌జివో వారిచే ప్రపంచ ఉపాధ్యాయులు దినోత్సవం సందర్భంగా 28 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సుకై పాటుపడుతున్న లింగంపెల్లి లచ్చయ్యకు రాష్ట్ర మానవ హక్కుల కమిటి చైర్‌పర్సన్ జస్టిస్ చంద్రయ్య, డిప్యూటి కమిషన్ ఆప్ పోలీసు హైదరబాద్ మధుకర్ స్వామి, అవిష్కార్ పౌండేషనర్ పౌండర్ సంజయ్ పవార్, షాద్రక్ అధ్యక్షులు సుందరయ్యలు ఆవార్డు ప్రధానం చేశారు. ఆవార్డు ఆందుకున్న ఉపాధ్యాయులు లచ్చయ్యను జడ్పీటీసీ రాజేందర్ రావు, ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు అభినంధించారు.

## మల్యాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం...!

**- త్వరలో అందుబాటులోకి డయల్ యువర్ సర్పంచ్**

**- మేజర్ పంచాయతీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్**

మల్యాల, ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలోనే ప్రాముఖ్యత కలిగిన మేజర్ గ్రామ పంచాయతీ మల్యాలను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని మేజర్ పంచాయతీ సర్పంచ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్ అన్నారు. ఆదివారం ఆయన " వార్త " తో మాట్లాడుతూ.... మల్యాలలో ఇప్పటికే సుమారు కోటి రూపాయల వ్యయంతో నూతన పంచాయతీ భవనాన్ని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సహకారంతో అన్ని హంగులతో నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, మహిళలు పండగ సందర్భంగా ఇబ్బందులు పడకుండా బతుకమ్మ ఘాట్ కూడా సుందరంగా నిర్మించి పండుగ రోజు వినియోగంలోకి తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామంలో అన్ని వార్డుల్లో సిసి రోడ్ల నిర్మాణంతో పాటు వీధిలైట్లు, మురుగు కాలువలు, పారిశుద్ధ్య నిర్వాహణపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించి పర్యవేక్షణ జరుగుతుందని వివరించారు. అంతేకాకుండా ఇంకా ఎక్కడైనా మిగిలిన సమస్యలను కార్యాలయానికి వచ్చి చెప్పుకోలేక ఇబ్బందులు పడుతున్న వారికి సైతం అందుబాటులోకి సమస్యల సత్వర పరిష్కారానికై త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి డయల్ యువర్ సర్పంచ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్ తెలిపారు. ఇందుకుగాను ప్రతి వారం రోజు నిర్ణీత సమయంలో ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికై చర్యలు తీసుకునేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు కూడా ఆయన తెలిపారు. అయితే డయల్ యువర్ సర్పంచ్ కార్యక్రమాన్ని ప్రజా సమస్యలు, విన్నపాలకు మాత్రమే తప్ప దుర్వినియోగం చేయవద్దని ఆయన సూచించారు. మల్యాల అభివృద్ధికి వేస్తున్న అడుగుల్లో గ్రామస్థులు కూడా భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## బిజేపి బూత్ కమిటీ ఎన్నిక

రామడుగు ప్రబాతవార్త:



మండలం లోని రంగ సాయిపల్లి గ్రామంలో బిజేపి బూత్ కమిటి ఇంచార్జీగా మునిగంటి శ్రీనివాస చారిని ఏకగ్రీవంగా నియ మించారు. ఈసందర్భంగా శక్తి కేంద్ర ఇంచార్జ్ జిట్టవేణి అంజి బాబు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజేపి ప్రభుత్వం ఏర్పడబోతుందని యువకులు మహిళలు రైతులు బిజేపి పార్టీ వైపు మొగ్గు చూపుతున్నానరని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల్లో అధికార టిఆర్ఎస్ పార్టీని ప్రజలు చిత్తుగా ఓడిస్తారని అక్కడ బిజేపి జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కట్ట రవీందర్ జంగా రాజిరెడ్డి, నీలం రవి, పాల్గొన్నారు.

# బస్టాండ్ లేక పరేషాన్..



✷ హోటళ్లు, రోడ్లపక్కనే.. ✷ బస్సు కోసం రోడ్డుపై నిరీక్షణ ✷ ఎండా, వానలో ప్రయాణికుల అవస్థలు
✷ పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



ఆదిలాబాద్, ప్రభాతవార్త

ఒక వైపు బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు రోడ్డు పక్కనే ప్రయాణికులకు నిరీక్షించాల్సి వస్తోంది. ఇందుకు కారణం మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మాణానికి ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడమే. ప్రతి రోజు మండల కేంద్రానికి చుట్టు పక్కల గ్రామాల నుంచి 28 గ్రామపంచాయతీల నుంచి ప్రయాణికులు అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. దీనికితోడు వివిధ గ్రామాల నుంచి కూడా మండల కేంద్రానికి పనుల నిమిత్తం ఇక్కడకు వస్తుంటారు. రోజు వారీగా ఆర్టీసీ నుంచి ఆదాయం సమకూరుతున్నా ప్రయాణికులకు కోసం బస్టాండ్ నిర్మించాలన్న యోచన లేకుండా పోయింది. దీంతో ప్రయాణికులకు నిత్యం ఎండలో ఎండుతూ... వానలో తడుస్తూ ఏండ్లుగా రోడ్డు పక్కనే నిరీక్షణ తప్పడం లేదు.

## మర్రి చెట్టే బస్‌షెల్టర్...

వివిధ గ్రామాలకు చెందిన ప్రయాణికులకు మండల కేంద్రంలో ఉన్న మర్రి చెట్టే వారికి బస్ షెల్టర్‌గా మారింది. మర్రి చెట్టు కింద నిలబడి బస్సు కోసం వేచి చూస్తుంటారు. అక్కడ మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక పోవడంతో ప్రయాణికులు అత్యవసర సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షం కురిస్తే పక్కనున్న హోటళ్లు, షాపుల వద్దకు వెళ్లి తలదాచుకుంటారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కనీసం బస్ షెల్టర్ అయినా, లేక బస్టాండ్ అయినా నిర్మించి ఇవ్వాలని ప్రయాణికులు కోరుతున్నారు. లేకపోతే మండల కేంద్రం అన్నదానికే అర్థం పోతుందని వారు పేర్కొంటున్నారు.



## బస్టాండ్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నాం

**- అసం రవీందర్, తలమడుగు వీడీసీ చైర్మన్**



మండల కేంద్రం కావడంతో ఇక్కడికి చుట్టు పక్కల గ్రామాల వారు ఎక్కువగా వస్తుంటున్నారు. అలాగే మండలంలోని కార్యాలయాలకు పని చేసుకోవడానికి ప్రజలు వస్తారు. వారికి బస్టాండ్ లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సు లేదా ఇతర వాహనాలు వచ్చే వరకు అలానే ఎండలో నిలిచి ఉంటారు. పక్కన చెట్టు కింద కొంత మంది కూర్చుంటారు. మరి కొంత మంది నిల్చోనే ఉంటారు. ఇక్కడ బస్టాండ్ ఏరియాలో షెడ్‌లాంటిది కట్టిస్తే మండల ప్రజలకు వాహనదారులకు ప్రయాణికులకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

## ప్రయాణికులను ఇబ్బందులను తీర్చాలి..

**- రవికాంత్‌యాదవ్, తలమడుగు మీసేవ ఆపరేటర్**



మండల కేంద్రంలోని మీసేవ కోసం చుట్టు పక్కల గ్రామాల ప్రజలు వస్తుంటున్నారు. వీరికి బస్టాండ్ లేక ఎండాకాలంలో ఎండలో, వర్షాకాలంలో వర్షంలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెద్ద మొత్తంలో వర్షం కురిస్తే, ఎండ కొడితే మీసేవ కేంద్రంలో తలదాచుకుంటారు. అలాగే చుట్టు పక్కల షాపుల పక్కన నిల్చోని ఉంటారు. మండల కేంద్రంలో బస్టాండ్ లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండల కేంద్రంలో బస్టాండ్‌ను నిర్మించాలి.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి అల్లోల

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం పక్కన గల మౌలానా అబుల్ కలాం ఆజాద్ క్లాక్ టవర్ నిర్మాణానికి, కబూతర్‌కమాన్ నందు స్వాగత తోరణం నిర్మాణ పనులకు ఆదివారం రోజు రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. 50 లక్షల రూపాయలతో క్లాక్ టవర్ నిర్మాణానికి, 50 లక్షల రూపాయలతో కబూతర్ కమాణ్, స్వాగత తోరణ ఏర్పాటుకు మంజూరు అయ్యాయని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఆయా వార్డుల కౌన్సిలర్స్, కాలనీవాసులు, నాయకులు, మంత్రి అల్లోలను, మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్‌లను గజమాల, శాలువతో ఘనంగా సన్మానించారు.

## ఆదర్శనగర్, సిద్దాపూర్ రోడ్డు పనులు త్వరలో ప్రారంభం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఈద్గా, వయా ఆదర్శనగర్ నుంచి సిద్దాపూర్, కౌట్ల రోడ్డు పనులు దీపావళి తర్వాత ప్రారంభిస్తామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. పరిపాలన, సాంకేతిక, ప్రభుత్వపరమైన ఉత్తర్వులు వచ్చినప్పటికీ ఆర్డీవో పరమైన జీవో రాకపోవడంతో కాలనీవాసులు రాష్ట్రమంత్రి అల్లోలను ఆదివారం రోజున కలిసి రోడ్డుకు సంబంధించిన ఇబ్బందులను తెలియజేశారు. ఈవిషయమై మంత్రి చొరవ తీసుకుని ఆర్డీవోకు సంబంధించిన జీవోను విడుదల చేయించారు. దీపావళి తర్వాత పనులు ప్రారంభిస్తామని హామీనిచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నామరపు జగదీశ్వర్, పాటల రాజేశ్వర్, విశ్రాంత ఉపాధ్యాయులు రాజేశ్వర్, గోవర్ధన్, మోహన్‌రావు, పోశెట్టి, ఉమేష్, సుజిత్, శ్రీనివాస్, భీంరావు, భారతి, నలిని రెడ్డి, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు షాక్.. టీఆర్ఎస్ పార్టీలోకి వలసల పర్వం

నిర్మల్, ప్రభాతవార్త :



ఈ మధ్యకాలంలో కాంగ్రెస్ పార్టీకి ఊహించని ఎదురుదెబ్బ తగులుతున్నాయి. నిర్మల్ నియోజకవర్గంలో ఆ పార్టీ అంచనాలను తలకిందులు చేస్తూ భారీగా టీఆర్ఎస్‌లోకి వలసల జోరు కొనసాగుతుంది. కొందరు కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి గులాభి తీర్థం పుచ్చుకుంటున్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీలో ఇటీవల కాలంలో చేరికలు జోరందుకున్నాయి. మొన్నటికి మొన్న నర్సాపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు పార్టీకి గుడ్‌బై చెప్పి కారెక్కారు. ఇక తాజాగా నిర్మల్ పట్టణం మార్కెట్ ఏరియా 27,39 వార్డుల కౌన్సిలర్లు ఆయేషా రావుఫ్, 5వ వార్డు కౌన్సిలర్ గుంజాల లక్ష్మి చైతన్యతోపాటు సుమారు 600 మంది కార్యకర్తలు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. శాస్త్రినగర్ క్యాంపు కార్యాలయంలో మంత్రి వారికి గులాబి కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షులు మారుగొండ రాము, మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్, ఎఫ్ఎసిఎస్ చైర్మెన్ ధర్మాజి రాజేంధర్, మున్సిపల్ విప్ నేరెల్ల వేణు, పార్టీ సీనియర్ నాయకఉలు కోటగిరి అశోక్, కౌన్సిలర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా గజ్జలమ్మ వార్షికోత్సవ వేడుకలు

లోకేశ్వరం, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన లోకేశ్వరంలో దళితుల ఆరాధ్యదైవం గజ్జలమ్మ ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలను భక్తి శ్రద్దలతో కన్నుల పండువగా నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో తెల్లవారుజాము నుంచి పండుగ వాతావరణం నెలకొంది. అమ్మవారికి భాజా భజంత్రీలతో మహిళలు మంగళహారతుల నీరాజనాలు సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు కుల పెద్దలు మాట్లాడుతూ.. భక్తులు తలచిన చాలు వెన్నంటే అభయమిచ్చే తల్లి గజ్జలమ్మ అని అమ్మవారి ఆలయాన్ని నిర్మించి విగ్రహాన్ని ప్రతిష్టించి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా కుటుంబాలతో కలిసి ఈ ఉత్సవాలను నిర్వహించుకున్నామని గజ్జలమ్మ కృపవల్ల గ్రామం ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజ, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సౌజన్య కపిల్, ఎంపిటిసి సాగర్‌రావు, ఆలయ కమిటి సభ్యులు చౌటోల్ల శంకర్, ఆష్టం భోజన్న, మహిళలు, యువతీ, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కళాశాలను కాపాడుకోవడం ప్రతీ ఒక్కరి బాధ్యత

**- ప్రహారీగోడ నిర్మాణానికి భూమిపూజచేసిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 52 లక్షల 50 వేల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించనున్న కాంపౌండ్ వాల్‌కు ఆదివారం మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతకుముందు మంత్రి వాకింగ్ లాఫింగ్ అసోసియేషన్ సభ్యులతో కలిసి మంత్రి వాకింగ్‌లో పాల్గొన్నారు. వారితో మంత్రి కొద్దిసేపు క్రికెట్ ఆడారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఈ జీవన విధానంలో ప్రతీ ఒక్కరికి హెల్త్ ప్రాముఖ్యత ఉండాలన్నారు. రోజు ఉదయం వాకింగ్ చేసే వారిలో ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉండవదన్నారు. వాకింగ్ చేయడం వల్ల రోజంతా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటామని తెలిపారు. కళాశాలను కాపాడుకోవడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రతీ పౌరుడు, విద్యార్థులు బాధ్యత తీసుకోవాలన్నారు. కొందరు కాంపౌండ్‌వాల్ పడగొట్టి దారి చేసుకున్నారని, అలా కాకుండా బాధ్యతగా కళాశాలను, మైదానాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. సరస్వతి అమ్మవారు కొలువైన నిర్మల్ జిల్లా కేంద్రంలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. నిర్మల్‌కు మెడికల్ కాలేజీ వచ్చిందని, పాలిటెక్నిక్ కాలేజ్ ఉందని, నిర్మల్‌కు నవోదయ విద్యాలయం కావాలని కేంద్ర ప్రభుత్వానికి 100 సార్లు ఉత్తరం రాసిన ఇప్పటివరకు వారి నుంచి స్పందన రాలేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో 1000 రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేశారని తెలిపారు. అనంతరం బాల అసోసియేషన్ అధ్యక్షుడు నాలం శ్రీనివాస్, సభ్యులు మంత్రిని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్, లైబ్రరీ చైర్మెన్ రాజేంధర్, నిర్మల్ ఎంపిపి రామేశ్వర్‌రెడ్డి, డాక్టర్ ఉప్పుకృష్ణంరాజు, స్థానిక కౌన్సిలర్ పురాడి శ్రీకాంత్, కౌన్సిలర్లు, నాయకులు వాకర్ వాలా అసోసియేషన్ ప్రెసిడెంట్ నాలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ వార్త



## మండలం దినదినాభివృద్ధి చెందుతున్నందుకు సంతోషంగా ఉంది

**- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి**

**లక్ష్మణచందా, ప్రభాతవార్త**

లక్ష్మణచందా మండలం దినదినాభివృద్ధి చెందుతున్నందుకు సంతోషంగా ఉందని రాష్ట్ర దేవాదాయ,న్యాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు.లక్ష్మణచందా-చామన్ పల్లి గ్రామాల మధ్య నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మి నరసింహం పెట్రోల్‌బంక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. బంక్ ప్రొప్రైటర్‌లు కొమ్మోజి రమణ, సత్యపాల్ రెడ్డిలను అభినందించారు. అనంతరం ధర్మారంలోని పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎస్ఎస్ సీఎస్ డైరెక్టర్ మధు చేసిన పోచమ్మ పండుగకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు అల్లోల సురేందర్ రెడ్డి, డీసిసిబి జిల్లా వైస్ చైర్మన్ ఎర్ర రఘునందన్‌రెడ్డి, జడ్పీటిసి ఓస రాజేశ్వర్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు శాతం గంగారాం, స్థానిక సర్పంచ్ పడిగెల గంగాధర్, ఎంపిటిసి అనితా సురేష్, ఉప సర్పంచ్ రమణ, నాయకులు జహిరోద్దీన్, ఈటెల శ్రీనివాస్, సిరాజోద్దీన్, బొమ్మెన రాజేందర్, మోహన్ రెడ్డి, మహిపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో మైత్రీభావాన్ని పెంపొందించాలి

**- బీఎస్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ గడ్వాలే**

**ముథోల్,ప్రభాతవార్త**

గౌతమ బుద్ధుడు బోధించిన మైత్రీ భావాన్ని సమాజంలో పెంపొందించడానికి కృషిచేద్దామని భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ గడ్వాలే అన్నారు. ఆదివారం ముథోల్ మండల కేంద్రంలోని బుద్ధనగర్‌లో బీఎస్ఐ ఆధ్వర్యంలో వర్షావాస్ గ్రంథ పఠన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉపాసకులను ఉద్దేశించి మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. బుద్ధుడి బోధనలు అనుసరించడం వల్ల మానసిక ప్రశాంతత పొందవచ్చని వెల్లడించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బీఎస్ఐ రాష్ట్ర కార్యదర్శి మెట్టు గంగాధర, సంస్కార్ విభాగ ఉపాధ్యాక్షుడు వాగ్మరే నారాయణ్, సంరక్ష విభాగ ఇంచార్జి కెర్బా వాగ్మరే, జిల్లా కమిటి సభ్యులు కాలెవర్ శంకర్, పండిత్ వాగ్మరే, ముథోల్ అధ్యక్షుడు గంగాధర్ శృంగారే, రామచందర్ జంగ్మే, భైంసా మండల అధ్యక్షుడు ఆనంద్‌రావు బోతె, పట్టణ అధ్యక్షుడు ప్రసంజిత్ హేమలే, ఉపాసకులు గంగాధర్ చందనే, నాగోరావు జోందలే, అశోక్ వాగ్మరే, విశ్వంబర్ జోందలే, వందేమాతరం, లక్ష్మణవాడెకర్, మహిళలు, ఉపాసకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.






## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-I పరీక్ష

**నిర్మల్, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆదివారం రోజు నిర్వహించిన గ్రూప్-1 పరీక్ష ప్రశాంతగా ముగిసింది. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ పలు పరీక్ష కేంద్రాలు దీక్ష కాలేజ్, సోమవార్‌పేట్ బాలికల, సేయింట్ థామస్, విన్నర్స్, వాసవి కళాశాలలను సందర్శించి పరీక్ష హాలులోకి వెళ్లి పరిశీలించారు. బయోమెట్రిక్ హాజరుశాతాన్ని పరిశీలించిన అనంతరం పాలనాధికారి మాట్లాడుతూ.. గ్రూప్-1 పరీక్షకు 4492 మంది అభ్యర్థులు కాగా అందులో 3724 మంది అభ్యర్థులు హాజరయ్యారని, 768 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. మొత్తంగా 82.9 శాతం హాజరు నమోదైందని కలెక్టర్ తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-I ప్రిలిమినరీ పరీక్ష

**నిర్మల్‌రూరల్, ప్రభాతవార్త**

జిల్లాలో ఆదివారం నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎస్పి జిల్లా ఎస్పి సీహెచ్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెఇలపారు. జిల్లాలో 19 సరీక్ష కేంద్రాలలో ఆదివారం గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్ష సజావుగా సాగేందుకు అభ్యర్థులు కూడా చక్కగా సహకరించారి ఎస్పి అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ముందస్తుగా జాగ్రత్తలు తీసుకొని ప్రశాంత వాతావరణలో పరీక్ష జరిగేలా చూసిన అధికారులు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

**- గాయపడ్డ వ్యక్తిని ఆసుపత్రికి తరలించిన ఎమ్మెల్యే**

**ముథోల్,ప్రభాతవార్త**



ముథోల్ మండలంలోని తరోడ గ్రామం వద్ద ఆదివారం రోజున బాసర మండలంలోని కిర్గుల్ గ్రామానికి చెందిన హన్మంత్ రెడ్డి ఆటో ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రున్ని గమనించి వెంటనే అంబులెన్స్, పోలీసులకు సమాచారం అందించారు. దగ్గరుండి క్షతగాత్రుడిని అంబులెన్స్‌లో భైంసా ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంతో ముందు వరుసలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఉంటారని స్థానికులు పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**- ఆదివాసి నాయక్‌పోడ్‌ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సంగెం నర్సయ్య**

**లోకేశ్వరం, ప్రభాతవార్త :**

లోకేశ్వరం మండలంలోని జోహర్‌పూర్ గ్రామంలో ఆదివాసి నాయక్‌పోడ్‌ల సంఘ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఎమ్మెల్యే నిధుల నుండి 2 లక్షల రూపాయలను మంజూరు చేయించి ప్రొసిడింగ్ కాపీనితన అతిథిగృహంలో సంఘ సభ్యులకు అందజేసిన విషయం తెలిసిందే. కాగా ఆదివాసి నాయక్‌పోడ్‌ల సంక్షేమానికి అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఆదివాసీల కులదైవం భీమన్న దేవుని ఆలయాలకు, సంఘ భవనాలకు నిధులు మంజూరు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి ఆదివాసి నాయక్‌పోడల జిల్లా ఉపాధ్యక్షులు నర్సయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా ఆదివాసిల ఐక్యత అభివృద్ధికి ఎళ్లవేళలా తనవంతుగా సహాయ సహాకారాలతో సాయశక్తుల కృషిచేస్తానని పేర్కొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష

**- జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మొట్టమొదటిసారిగా నిర్వహించిన టిఎస్‌పిఎస్‌సి గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో అధికారుల సమన్వయంతో సజావుగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరి అన్నారు. ఆదివారం పరీక్షల నిర్వహణలో భాగంగా జిల్లాలోని ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలో 9 వేల 243 మంది అభ్యర్థుల కొరకు 27 పరీక్షా కేంద్రాలు, 27 మంది పర్యవేక్షక అధికారులు, 8 మంది లైసెన్, 27 మంది సహాయ లైసెన్ అధికారులు, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 19 మంది పిహెచ్ స్క్రిబ్‌లను నియమించడం జరిగిందన్నారు. టిఎస్‌పిఎస్‌సి నియమనిబంధనల మేరకు బయోమెట్రిక్ పద్ధతిన హాజరు తీసుకొని పరీక్ష హాలులోనికి పంపించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 9 వేల 243 అభ్యర్థులకు గాను 1 వేయి 984 మంది గైర్హాజరు కాగా 78.54 శాతంతో 7 వేల 259 అభ్యర్థులు పరీక్షలకు హాజరు అయ్యారని తెలిపారు. టిఎస్‌పిఎస్‌సి గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్‌లో గల సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మంచిర్యాల రాజస్వ మండల అధికారి వేణుతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలు సజావుగా నిర్వహించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## అబ్దుల్ కలాం ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు అందుకున్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్

లక్షెట్టిపేట, ప్రభాతవార్త :




లీడ్ ఇండియా ఫౌండేషన్, ట్రస్మా, సెమ్స్ ఒలంపియాడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో మాజీ దివంగత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 91వ జన్మదినం మరియు ప్రపంచ విద్యార్థుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యారంగంలో అత్యుత్తమ సేవలందించినందుకు గాను మరియు ఎంతో మంది పేద విద్యార్థులకు తక్కువ ఫీజుతో విద్యను అందించినందుకు గాను అలాగే కరోనా సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్నందుకుగాను లక్షెట్టిపేట కృష్ణవేణి పాఠశాల ప్రిన్సిపల్ చిందం చంద్రశేఖర్‌కు లీడ్ ఇండియా అబ్దుల్ కలాం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ తెలంగాణ సాంస్కృతిక సలహాదారు కె.వి. రమణచారి, రిటైర్డ్ ఐఏఎస్, ఆంధ్రప్రదేశ్ జస్టిస్ ఈశ్వరయ్య, కేంద్ర రక్షణ శాఖ మంత్రి సలహాదారు కె. సతీష్‌రెడ్డి, లీడ్ ఇండియా వ్యవస్థాపకులు ఆచార్య సుదర్శన్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు, కందాల పాపిరెడ్డి, ట్రస్మా రాష్ట్ర నాయకులు ఎస్ఎన్‌రెడ్డి, ఆరుకాల రామచంద్రరెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

## మనుగోడు అసెంబ్లీ ఉప ఎన్నికల్లో బెల్లంపల్లి ఎమ్మెల్యే చిన్నయ్య ప్రచారం

బెల్లంపల్లి, ప్రభాతవార్త :

మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నికల సందర్భంగా గట్టుపల్ మండలం తేరాట్‌పల్లి గ్రామం 6, 7వ వార్డుల్లో స్థానిక టీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, టీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలను గ్రామంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికి వివరించి మునుగోడు నియోజకవర్గం ఇంకా అభివృద్ధి చెందాలంటే రానున్న మునుగోడు ఎన్నికల్లో ఎమ్మెల్యేగా టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కారు గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి తద్వారా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలని బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ కన్నెపల్లి మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు తాళ్ళపల్లి వెంకటేష్, కాసిపేట మండల వైస్ ఎంపీపీ విక్రమ్, బెల్లంపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, కౌన్సిలర్లు కో-ఆప్షన్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## యధేచ్ఛగా కొనసాగుతున్న పసిడి లక్ష్మీ స్కీముల దందా..

**- డీసీపీ ఆదేశాలు కూడా లెక్కచేయని దుకాణదారులు**


**- యదేచ్ఛగా పసిడి స్కీములు నడుపుతున్న జ్యువెల్లరీ యజమానులు**

**- తక్షణం ఈ పసిడి లక్ష్మీ స్కీంల వ్యవహారంపై తగు చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు**

మంచిర్యాల, ప్రభాతవార్త :



మంచిర్యాల జిల్లా కేంద్రంలో యదేచ్ఛగా కొనసాగుతున్న బంగారం లక్ష్మి స్కీముల దందా, గతంలో జ్యువెల్లరీ షాపుల్లో లక్ష్మి స్కీంల నిర్వహణపై డీసీపీ ఉదయ్‌కుమార్ రెడ్డి స్పందించి జిల్లా వ్యాప్తంగా జ్యువెల్లరీ షాపుల యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి, జ్యువెలరీ షాపుల్లో స్కీంల నిర్వహణ చట్ట విరుద్ధమని తెలియజేస్తూ, తక్షణమే స్కీంలు ఆపేసి స్కీంలలో చేరిన ప్రతీ సభ్యునికి వారు ఇప్పటి వరకు కట్టిన డబ్బును తక్షణం చెల్లించాలని ఆదేశించారు. జువెల్లరీ షాపుల యూనియన్ డీసీపీ ఆదేశాలకు అనుగుణంగా స్కీంలను రద్దు చేస్తామని లిఖిత పూర్వకంగా అందజేసినప్పటికి, చెల్లించిన మొత్తాన్ని తిరిగి ఇవ్వడం లేదు. గతంలో మన పొరుగు రాష్ట్రాలు డ్రా స్కీంల పేరిట కోట్లు వసూలు చేసి బోర్డు తిప్పివేసాయన్న విషయం అందరికీ తెలిసిందే. పసిడి ధరలు పెరుగుతుండడంతో ఇలాంటి స్కీంల ఆశ చూపుతూ ప్రజల దృష్టిని స్కీంల వైపు మరల్చి మోసపుచ్చుతున్నారు. తక్షణం ఈ పసిడి లక్ష్మి స్కీంల వ్యవహారంపై సంబంధిత ప్రభుత్వ అధికారులు, స్పందించి చట్టపరమైన తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## ఘనంగా ప్రపంచ కూచిపూడి నృత్య దినోత్సవ వేడుకలు

మందమర్రి టౌన్, ప్రభాతవార్త

కూచిపూడి నాట్య గురువు శ్రీ వెంపటి చిన్నసత్యం గారి జయంతి సందర్భంగా మంచిర్యాల జిల్లా నృత్య కళాసమాఖ్య జిల్లా అధ్యక్షులు రాకం సంతోష్ ఆధ్వర్యంలో స్థానిక మందమర్రిలో సిఈఆర్ క్లబ్‌లో కూచిపూడి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జె. రవీందర్, మద్ది శంకర్, బడిగల సంపత్‌కుమార్, బట్టు రాజ్‌కుమార్, సీనియర్ కళాకారులు సాదవేని ప్రభాకర్, హనుమాండ్ల మధు, ఉప్పులేటి నరేష్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించాయి. ఈ కార్యక్రమంలో సుమారు 200 మందికి పైగా కూచిపూడి నృత్య కళాకారులు పాల్గొన్నారు. తదనంతరం కూచిపూడి గురువులైన గాజుల నర్మద, అశ్విని, వసుధ, ఊర్మిళ, రేఖ, అర్చన, రమేష్‌లను ఘనంగా సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా నృత్యకళా సమాఖ్య అధ్యక్షులు రాకం సంతోష్, ప్రధాన కార్యదర్శి మంతెన సురేందర్, రామగిరి అర్జున్, చొప్పదండి దుర్గ, రిథం సది, ఉడుత సాగర్, లక్ష్మణ్, విజయ్, స్టాలిన్, కళ్యాణ్, ప్రవీణ్, అరున్‌సాయి, రమేష్, సుమంత్, అంజలి తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల వార్త



## శ్రీ భక్త మార్కండేయ దేవాలయ నిర్మాణ, ప్రతిష్ట కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

నస్పూర్, ప్రభాతవార్త



నస్పూర్ పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయ నిర్మాణ, ప్రతిష్ట కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు గాదాసు బాపు, గౌరవ అధ్యక్షులు గడ్డం సుధాకర్, మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు రాం సత్తయ్య, ప్రధాన కార్యదర్శి నీలి శ్రీనివాస్‌ల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి శ్రీ భక్త మార్కండేయ దేవాలయ నిర్మాణ, ప్రతిష్ట కమిటీ అధ్యక్షులుగా చిప్ప రాజబాబు, ప్రధాన కార్యదర్శిగా చిలువేరు సదానందం, ఉపాధ్యక్షులుగా కట్కకం లక్ష్మణ్, కర్నె వెంకటేష్, ఏ.సుదర్శన్, దేవసాని నాగరాజు,కుందారపు రమేష్, మునుకుంట్ల రాజేశం, కాదాసు భీమయ్య, ఆడెపు మల్లిఖార్జున్, కోశాధికారులుగా ఒల్లాల రవి, కుందారపు రాములు,చెలిమల అంజయ్య, కార్యదర్శులుగా సిరిపురం శ్రీనివాస్, సూరం శ్రీనివాస్, నల్ల సంపత్, తౌటం మల్లేష్, జక్కెన సదానందం, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా బొద్దున మల్లేష్, తూటి మల్లేష్, ఏ.సత్యనారాయణ, ఏ. రాజమల్లు, చంద్ర శ్రీనివాస్, వేముల సురేష్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వీరాస్వామి, బొద్దున సత్యనారాయణ, నల్ల శ్రీనివాస్, రాజేంద్ర ప్రసాద్, సత్యనారాయణ, లక్ష్మినారాయణ, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు పూర్తి నైపుణ్యాన్ని కనబరిచిన రాష్ట్రస్థాయికి ఎంపిక కావాలి

**- హెచ్ఎం సాంబమూర్తి**

లక్షెట్టిపేట, ప్రభాతవార్త :

క్రీడాకారులు పూర్తి నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావాలని పాఠశాల ప్రధానోపాద్యాయులు సాంబమూర్తి అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దౌడపెల్లి క్రీడా మైదానంలో జూనియర్స్ జిల్లా అథెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాద్యాయులు సాంబమూర్తి మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి ప్రతిభను, నైపుణ్యాన్ని కనబరిచాలని, జిల్లాకు ఛాంపియన్ షిప్ తేవాలని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. డీసీఎంఎస్ చైర్మన్ తిప్పని లింగయ్య మాట్లాడుతూ... దౌడపెల్లి క్రీడలలో అగ్రగామిగా ఉండేదని, చదువుతో పాటు ఆటలు, క్రమశిక్షణ అలవర్చుకోవాలని తెలియజేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ జాడి శ్యామల శంకరయ్య మాట్లాడుతూ... పోటీలు మా గ్రామంలోని పాఠశాలలో జరపడం మాకు దక్కిన గౌరవం అని అన్నారు. బాలబాలికలకు 600 మీటర్లు పరుగు పందెం ప్రారంభించి, క్రీడాకారులకు పథకాలు, సర్టిఫికేట్లు అందజేశారు. 300 మంది క్రీడాకారులు బాలబాలికలు, 25 మంది వ్యాయామ ఉపాద్యాయులు పలువురు క్రీడాకారులు తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుజాత సురేష్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మారయ్య, పాఠశాల ప్రధానోపాద్యాయులు అథ్లెటిక్ అసోసియేషన్ సహా ఉపాధ్యక్షులు మామిడిపల్లి సాంబమూర్తి, శ్రీధర్, తిరుపతి, లింగయ్య, మల్లేష్, వ్యాయామ ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష

**- జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**

కుమ్రం భీం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఆదివారం నిర్వహించిన టీఎస్‌పీఎస్సి గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. పరీక్ష నిర్వహణలో భాగంగా స్ట్రాంగ్‌రూం నుండి ఉదయం ప్రశ్నాపత్రాలు, ఓఎంఆర్ కార్డులను ముఖ్య పర్యవేక్షకులు ఆధ్వర్యంలో సీసీ కెమెరాల మధ్య జిల్లాలో ఏర్పాటు చేసిన 10 పరీక్ష కేంద్రాలకు పోలీసు బందోబస్తు మధ్య పంపిణి చేసినట్లు తెలిపారు. జిల్లాలో టీటీడబ్ల్యూ, ఆర్‌జేసి, టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్, సెయింట్ మేరీస్, తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను, పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. జిల్లాలో 2377 మంది అభ్యర్థులకు కొరకు 10 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి పరీక్షను పగడ్బందీగా నిర్వహించేందుకు చీఫ్ సూపరింటెండెంట్లు, లైసెన్, సహాయ సైసన్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం, ఇన్విజిలేటర్లు, ఇతర అవసరమైన సిబ్బందిని నియమించడం జరిగిందని, పరీక్ష కేంద్రాలలో అభ్యర్థుకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద అభ్యర్థులను ఎలక్ట్రానిక్ పరికరాలు, రైటింగ్ ఫ్యాడ్‌లు, బూట్లు లాంటి వాటిని అనుమతించకుండా టీఎస్‌పీఎస్సి నియమనిబంధనల మేరకు పరీక్షుకు అనుమతించడం జరిగిందని, 2377 మంది అభ్యర్థులకు గాను 369 మంది గైర్హాజరు కాగా 84.48 శాతంతో 2008 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని, 100 శాతం బయోమెట్రిక్ హాజరు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## ఆదివాసీల అభివృద్ధికి కృషి

ఆసిఫాబాద్‌రూరల్, ప్రభాతవార్త



కుమ్రం భీం స్పూర్తితో ఆదివాసిల అభివృద్ధికి కృషిచేస్తానని ఎమ్మెల్యే ఆత్రం సక్కు పేర్కొన్నారు. ఆసిఫాబాద్ మండలం మోవాడ్ గ్రామంలో కుమ్రం భీం వర్ధంతి సందర్భంగా ఆదివాసిల సాంస్కృతి, సాంప్రదాయాలతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భీం విగ్రహానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివాసిల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పతకాలను చేపట్టింటని ఈ పథకాలను ఆదివాసీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కౌసల్య, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, మాజీ ఎంపిపి బాలేష్‌గౌడ్, గ్రామస్థులు, పటేల్‌లు, టీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరుల పరిచయ వేదికను జయప్రదం చేయాలి

ఆసిఫాబాద్, ప్రభాతవార్త



ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదికను జయప్రదం చేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చిలువేరు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని స్థానిక వాసవీ ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదిలాబాద్‌లో మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 6 ఆదివారం రోజున లక్ష్మిగార్డెన్స్‌లో నిర్వహించ తలపెట్టిన ఆర్యవైశ్య వధూవరుల పరిచయ వేదికలో ఆర్యవైశ్యులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు గుండా బాలేష్, తాటిపల్లి అశోక్, ప్రశాంత్, వెంకన్న, తాటిపెల్లి దిలిప్, రవీందర్, వివేక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ల్యాబ్‌టెక్నీషియన్ నూతన కమిటి ఎన్నిక

కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త

ప్రైవేటు ల్యాబ్‌టెక్నిషియన్ నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక మార్కండేయ జూనియర్ కళాశాలలో డిప్యూటి డీఎం అండ్ హెచ్‌ఓ సీతారాం అధ్యక్షతన ఈ కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జనార్కర్ మహేందర్, ఉపాధ్యాక్షులు జి. ప్రసాద్, ఎండి నసిరుద్దీన్, కార్యదర్శులు మహేందర్, సుచిత్, ట్రెజరర్‌గా కార్తీక్ యాదవ్, సహాయ కార్యదర్శిగా తపస్ రాయ్, వినోద్, సలహాదారులుగా జై సింహ, సిహెచ్ రవి, కిషన్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కాగజ్‌నగర్ రూరల్ సీఐ నాగరాజు, వైద్య సిబ్బంది, చంద్రయ్య, జిల్లాలోఇన ల్యాబ్ టెక్నిషియన్‌లు, సభ్యులు పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడానికే మోటివేషన్ సెమినార్

**- ప్రముఖ నిపుణులు శ్రీ లక్ష్మిపురం వేణుగోపాల్**

కాగజ్‌నగర్, ప్రభాతవార్త



నేటి సమాజాన్ని మనం పరిశీలిస్తే అందరూ జీవన విధానంలో చాలా మార్పులు వచ్చాయని, కరోనాకు ముందు జీవితం తర్వాత జీవితంకు విద్యారంగంలో విద్యార్థులకు మానసిక రుగ్మతలు పెరిగాయన్నారు. వారిలో ఆత్మన్యూనతా పెరిగి పోయిందని కాబట్టి విద్యార్థులతో నైతన ఉత్తేజం తీసుకురావడానికి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ప్రముఖ నిపుణులు శ్రీ లక్ష్మిపురం వేణుగోపాల్‌తో మోటివేషన్ సెమినార్ నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మిపురం వేణుగోపాల్ మాట్లాడుతూ రోజులలో పగలు రాత్రులు వస్తాయని మనిషి జీవితంలో కష్టాలు సుఖాలు కూడా ఉంటాయని వాటిని ధైర్యంగా ఎదిరించాలని విద్యార్థులంతా ధైర్యంగా ఎదుర్కొవాలని వారు అనుకున్న లక్ష్యాన్ని సాధించి భారతదేశ త్రివర్ణ పతాకాన్ని ప్రపంచ వినువిదూలలో ఎగరవేయాలని విద్యార్థులకు ఉద్దేశించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరెస్పాండెంట్ దోమల సురవర్ధన్, ప్రిన్సిపల్ శ్రీనివాస్, జియా ఉల్ హక్, సుప్రభాత్ పాఠశాల కరెస్పాండెంట్ గణపురం మురళి, ప్రముఖ సామాజిక వేత్త , అడ్వకేట్ కిషోర్‌బాబు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చిన ఏకలవ్య పాఠశాల విద్యార్థులు

కాగజ్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని దుమాల గ్రామం ఎల్లారెడ్డిపేటలోని రెసిడెన్సిల్ పాఠశాలలో రాష్ట్ర స్థాయి కళా సాంస్కృతిక పండుగ కార్యక్రమానిన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్(టి) ఏకలవ్య మోడల్ స్కూల్ విద్యార్థులు వివిధ రంగాలలోని చిత్రలేఖం, నృత్యం, దేశభక్తిగానం, స్పీచ్, గిరిజన సంస్కృతుల వేశాధరణలో విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. వీరికి గురుకులాల సెక్రటరి రోనార్డ్ రోస్ (ఐఎఎస్) అడిషన్ సెక్రటరి సర్వేషన్ రెడ్డి, జాయింట్ సెక్రటరి విజయలక్ష్మి, చంద్రశేఖర్ చేతుల మీదుగా రాష్ట్రస్థాయిలో బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్‌సీఓ గంగాధర్, ఓఎస్‌డిలు శ్రీనివాస్, హన్మంతు, ప్రిన్సిపల్ వెంకటయ్య, ఉపాధ్యాయులు సాయినాథ్, స్వామి, గిరిజా, సుప్రజ, వనిత, సిబ్బందిని వారు అభినందించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సిర్పూర్ (టి) రెసిడెన్సియల్ ప్రిన్సిపల్ వెంకటయ్య, సిబ్బంది అభినందించారు.

## ఘనంగా సమాచారం హక్కుచట్టం 2005 ఆవిర్భావ దినోత్సవం

కాగజ్‌నగర్, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణంలో సమాచార హక్కుల రక్షణ చట్టం 2005 సొసైటి రాష్ట్ర కమిటి ఆదేశాల మేరకు ఆదివారం సమాచార హక్కు చట్టం 2005 ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎల్లాగౌడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సొసైటి మండల అధ్యక్షుడు నాగేష్ మాట్లాడుతూ సమాచార హక్కు రక్షణ చట్టటం సొసైటి నాలుగు సంవత్సరాలు ముగించుకొని 5వ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభసందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి ఆర్గనైజర్ కబీర్ అహ్మద్, ఉపాధ్యాక్షుడు నితిన్, మీడియా కన్వీనర్ ఇర్షద్ బలాల, సోషల్ వర్కర్ సోను ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసు ప్రారంభం

ఆసిఫాబాద్‌రూరల్, ప్రభాతవార్త

ఆసిఫాబాద్ డిపో నుండి ప్రయాణికుల సౌకర్యార్థం నూతన ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీసును ప్రారంభించినట్లు డిపో మేనేజర్ శ్రీధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ ఆసిఫాబాద్ డిపో నుండి ప్రతీ రోజు మధ్యాహ్నం 3.15 గంటలకు మంచిర్యాలకు బయల్దేరి అక్కడి నుండి కాగజ్‌నగర్ పెంచికల్‌పేట్ మీదుగా బెజ్జూర్‌కు సర్వీసును ప్రారంభించినట్లు తెలిపారు. మరుసటి రోజు ఉదయం 5 గంటలకు బెజ్జూర్ నుండి పెంచికల్‌పేట్, కాగజ్‌నగర్ మీదుగా మంచిర్యాలకు వెళ్తుందన్నారు. మరల ఉదయం 8.30 గంటలకు మంచిర్యాల నుండి బయల్దేరి కౌటాలకు వెళ్లి అక్కడి నుండి ఉదయం 11.20 గంటలకు ఆసిఫాబాద్‌కు బస్సు బయల్దేరుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రయాణికులు ఆటోల్లో వెళ్లకుండా బస్సులోనే ప్రయాణం చేసి సురక్షితంగా ఇండ్లకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

## సిర్పూర్(టి) మండల శాఖ పీఆర్‌టియూ టీఎస్ ఎన్నికలు

సిర్పూర్(టి), ప్రభాతవార్త



సిర్పూర్ (టి) మండలంలోని జడ్పిఎస్ఎస్ వేంపల్లి స్కూల్ నందు పీఆర్‌టియూ టీఎస్ జిల్లా శాఖ కుమ్రం భీం ఆద్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిర్పూర్(టి) మండలశాఖ పీఆర్‌టియూ టీఎస్ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షులుగా తనుకు వెంకటరమణ (జడ్పిఎస్ఎస్ వేంపల్లి), ప్రధాన కార్యదర్శిగా కామెర శ్రీనివాస్ (ఎంపిపిఎస్ హుడ్కిలి), ఉపాధ్యాక్షుడు ఎస్‌కె రహీం (ఎంపియూపిఎస్ లక్ష్మిపూర్), సెక్రటరిగా సీహెచ్ జలపతి (ఎంపియూపిఎస్ చింతకుంట)లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కటుకం మధూకర్, జిల్లా గౌరవ అధ్యక్షులు పార్వతి రాజేశ్వర్ రావు, జిల్లా అధ్యక్షులు తౌటం శ్యామ్‌సుందర్, జిల్లా సెక్రటరి గోపి, జిల్లా ట్రెజరి చిలుకూరి రవీందర్ ఎన్నికల పరిశీలకులుగా కాగజ్‌నగర్ అధ్యక్షుడు అవదూత చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఝరి గ్రామస్థుల వినతిపత్రం అందజేత

కెరమెరి, ప్రభాతవార్త

మండలంలోని ఝరి గ్రామానికి చెందని ఆదివాసిలు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు వినతిపత్రం అందజేశారు. ఆదివారం ఎంపీపీ పెందోర్ మోతిరాం, ఝరి సర్పంచ్ కుమ్రం నాణేశ్వర్ ఆధ్వర్యంలో ఝరి గ్రామస్తులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దండారి వేడుకలు నిర్వహించే ప్రాంతంలో షెడ్డు, హనుమాన్ మందిరం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. ఈ విషయమై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే నిధులు మంజూరు అయ్యేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో గ్రామ పటేల్ కర్సెంగా బారిక్‌రావు, కుడ్మెత యాదోరావ్, దౌలత్‌రావ్, జగ్గేరావ్, కుర్సేంగా మారు, శ్యామ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు

# ప్రశాంతంగా గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. ఆదివారం గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ పెద్దపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ట్రినిటి ఫారా మ్రస్యూటికల్ కళాశాల, గాయత్రి డిగ్రీ కళాశాలలను సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్ష కేంద్రాల్లో అధికారులు తీసుకున్న బయోమెట్రిక్ హాజరు నమోదును, పరీక్ష నిర్వహణ తీరును, సిసి కెమరాల పని తీరును పరిశీలించారు. జిల్లాలో 16 పరీక్షా కేంద్రాల్లో పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. మొత్తం 16 పరీక్ష కేంద్రాల్లో 6067 మందిపరీక్ష రాయాల్సి ఉండగా, 1384 మంది గైర్హాజరు కాగా, 4683 మంది హాజరయ్యారని, 77.19 శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ బిట్ల సుధాకర్, చీఫ్ సూపరింటెండెంట్‌లు, లైజన్ అధికారులు, పోలీసు అధికారులున్నారు.



# స్ట్రాంగ్ రూం నుంచి పరీక్ష కేంద్రాలకు గ్రూప్ I ప్రశ్నా పత్రాల తరలింపు

**- పర్యవేక్షించిన అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** స్ట్రాంగ్ రూం నుంచి పరీక్షా కేంద్రాలకు గ్రూప్ వన్ ప్రశ్నా పత్రాల తరలింపు కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ పర్యవేక్షించారు. ఆదివారం ఉదయం పెద్దపల్లి జెండా సెంటర్‌లోని పోలీస్ స్టేషన్ స్ట్రాంగ్ రూంలో భద్ర పరిచిన గ్రూప్ 1 ప్రశ్నా పత్రాల బాక్స్‌లను అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ పరిశీలించారు. అనంతరం అదనపు కలెక్టర్ సమక్షంలో స్ట్రాంగ్ రూం నుంచి ప్రశ్నా పత్రాల బాక్స్‌లను తీసి సంబంధిత లైజనింగ్ అధికారికి అందజేసి వారి ద్వారా సంబంధిత పరీక్షా కేంద్రాలకు పోలీసు బందోబస్తుతో తరలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లైజనింగ్ అధికారులతో మాట్లాడుతూ ప్రశ్నా పత్రాల తరలింపులో అప్రమత్తంగా ఉండి సంబంధిత పరీక్ష కేద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లకు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజేష్, స్ట్రాంగ్ రూం ఇన్‌ఛార్జి డిఈవో మాధవి, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి డిఆర్‌డిఓ శ్రీధర్, కలెక్టరేట్ సి సెక్షన్ సూపరింటెండెంట్ తూము రవీందర్, సెక్షన్ సహాయకులు అలీ తదితరులున్నారు. కాగా జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రూప్ 1 కలెక్టిగ్ పాయింట్‌లో పరీక్ష అనంతరం 16 పరీక్షా కేంద్రాల నుంచి అభ్యర్థులు రాసిన పత్రాలను ఉపయోగించిన, ఉపయోగించని పత్రాలను, సంబంధిత మెటిరీయల్‌ను సంబంధిత లైజనింగ్ అధికారులు, సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్‌లు తీసుకొని వచ్చి టిఎస్‌పిఎస్‌సి నుంచి వచ్చిన అసిస్టెంట్ సెక్షన్ అధికారులు బి.రోహిత్ కుమార్, అజయ్‌లకు అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ సమక్షంలో అందజేశారు. ఈ కలెక్టింగ్ పాయింట్ వద్ద డిఈవో మాధవి, కలెక్టరేట్ సి సెక్షన్ సూపరింటెండెంట్ తూము రవీందర్, సెక్షన్ సహాయకులు అలీ తదితరులున్నారు.

# బలవంతంగా చందాలు కట్టాలని ఒత్తిడి చేస్తే సహించం

**- విజిలెన్స్ విచారణకు టీబీజీకేఎస్ డిమాండ్:గౌతం**



**రామగిరి, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలోని ఓ ట్రేడ్ యూనియన్‌లోని కొందరు నాయకులు (ఆఫీస్ క్లర్క్‌లు) కార్మికులపై ఒత్తిడ్డిని పెంచుతున్నారని కార్మికుల్లోంచి గుసగుసలు వినిపిస్తున్నాయని శనివారం 'వార్త దిన పత్రిక"లో "చందాలు కట్టాలని కార్మికులపై ఒత్తిళ్లు.?" అనే శీర్షికను ప్రచురించిన విషయం విధితమే కాగా దీనిపై గెలిచిన గుర్తింపు సంఘం ఆర్జీ3 ఏరియా ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య ఆదివారం ఖండించారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థలోని ఆర్జీ3,ఏపిఎ టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టులో ఒక కార్మిక సంఘంలోని కొందరు నాయకులు (ఆఫీస్ క్లర్క్‌లు) కార్మికులను భయ బ్రాంతులకు గురిచేస్తూ చందాలు వసూల్ చేయడం అపివేయాలని అన్నారు. అదే విధంగా ఏఎల్‌పిలోని ఒకొక్క కార్మికుని వద్ద నుంచి ఒక (ట్రేడ్ యూనియన్) కార్మిక సంఘంలోని కొందరు నాయకులు (ఆఫీస్ క్లర్క్‌లు) రూ.500 వందలపై చందాలను వసూళ్లను చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. కార్మికుల వద్ద నుంచి బలవంతపు చందాల వసూళ్లను మానుకోవాలని లేకుంటే కార్మికులు తగిన బుద్ధి చేస్తారని హితుపలికారు. ఇక నుంచి బలవంతపు చందాల వసూళ్లను ఏమాత్రం సహించబోమని తేల్చి చేప్పారు. తాము గెలిచిన సంఘంగా కార్మికుల సంక్షేమంకు నిరంతరంగా ప్రతి కార్మికునికి యూనియన్ సభ్యత్వం లేకున్న అందరి కార్మికుల పక్షాణ పోరాటాలు చేస్తున్నామని పేర్కొన్నారు. పోరాటాల ఫలితంగా కారుణ్య నియామకాల్లో కుటుంబ సభ్యులకు సుమారుగా 800పై ఉద్యోగాలు ఇప్పించడం జరుగిఇందన్నారు. అదే విధంగా కార్మికులు ఇటీవలే సంస్థ లాభాల్లో 30శాతం వాట ఇప్పించామని అన్నారు. ఈ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టులో ఒక కార్మిక సంఘంలోని కొందరు నాయకులు (ఆఫీస్ క్లర్క్‌లు) కార్మికులను భయ బ్రాంతులకు గురిచేస్తూ వస్తున్నారని ఆరోపణలపై వేంటనే విజిలెన్స్ విచారణలు జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరీ గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు స్పందించి ఖడించడంతో పాటు, స్వయంగా గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్యే ఏఎల్‌పిలో ఒక ట్రేడ్ యూనియన్‌లోని కొందరు నాయకులు (ఆఫీస్ క్లర్క్‌లు) కార్మికుల వద్ద చందాలు రూ.500 వసూల్ చేసిన ఆరోపణలపై పూర్తి స్థాయిలో విజిలెన్స్ విచారణలు చేప్పట్టి చర్యలు తీసుకుంటారో.? లేకా బలవంతంగా వసూల్ చేసిన సొమ్మును చేసిన చెల్లిస్తారో వేచి చూడాలి.

# జిల్లాలో ప్రశాంతంగా గ్రూప్ I ప్రిలిమినరీ పరీక్ష

**- 80.64 శాతం అభ్యర్థులు హజరు**

**- పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ రవి**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలో అదివారం గ్రూప్ 1 ప్రిలిమినరి పరీక్షలు ప్రశాంత వాతవారణంలో ప్రారంభం అయ్యాయి. జగిత్యాల పట్టణంలోని ధరూర్ మౌంట్ కార్మెల్ హైస్కూల్ ఎన్ఎస్‌వి జూనియర్ కాలేజి, ఎస్‌కెఎన్‌అర్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో గ్రూప్ 1 పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ జి. రవి సంర్శించి పరీక్ష నిర్వాణ పరిశీలించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 21పరీక్ష కేంద్రాలలో మొత్తం 6885 మంది అభ్యర్థులకు గాను 5552 మంది 80.64 శాతం అభ్యర్థులు పరీక్షకు హాజరు కాగా 1333 మంది అబ్సెంట్ అయినట్లు జిల్లా కలెక్టర్ జి. రవి తెలిపారు.







# మల్లన్న స్వామిని దర్శించుకున్న జడ్జి ప్రియాంక



**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలో పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన శ్రీ భ్రమరాంబి క మల్లిఖార్జున స్వామి ఆలయం లో ఆదివారం సుల్తా నాబాద్ జడ్జీ ప్రియాంక ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన జడ్జి ప్రియాంకకు ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది జడ్జి ప్రియాంకను సన్మానించి స్వామివారి చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శీలం లక్ష్మణ్, జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి, రత్నాకర్, అర్చకులు భవాని, పోలీస్ సిబ్బంది రాజేందర్, రాజు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు అంబేద్కర్ కాలనీలో గుల్లి ప్రతాప్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లయ్యను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. అనంతరం పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ.... ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉంటూ ఉన్నతమైన పదవులు పొందాలని ఆశీస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుల్లి రమేష్, వడ్లూరి సంపత్, మంద రాజేష్, గుల్లి కుమార్, వడ్లూరు శశి, రత్నాకర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు. అలాగే హమాలీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకల్లో పొనగంటి మల్లయ్య పాల్గొని కేక్ కట్ చేశారు. హమాలీ సంఘం అధ్యక్షులు సాంబమూర్తి, మురళి కలిసి పూలమాలతో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో హామాలీ సంఘస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి

**- న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు ధర్నా**

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన కాంపల్లి కొమురయ్య (58) ఇసుక ట్రాక్టర్ ఢీకొని మృతి చెందాడు. గ్రామస్థుల వివరాల ప్రకారం.... కొమురయ్య ద్విచక్ర వాహనంపై మల్లారెడ్డిపల్లి వైపు వెళ్తుండగా ఇసుక ట్రాక్టర్ వేగంగా వచ్చి ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలవడంతో కొమురయ్య అక్కడికక్కడే మృతి చెందగా మరో మహిళ పూదరి వసంతకు తీవ్ర గాయాలు కాగా మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ఇసుక అక్రమ రవాణాపై గ్రామస్థులు ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన మామూళ్ళ మత్తులో పోలీసులు, మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న జమ్మికుంట రూర్ సిఐ సురేష్, ఎస్ఐ శేఖర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతికి గల కారణం తెలుసుకుని మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



